teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 375 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 19 మే 2024 | పేజీలు : 08 | వెల ' 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణలో ఈఏపీసెట్ ఫలితాల విడుదల

విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రీ

.. వివరాలు 2లో






తెలంగాణ రాష్ట్రంలో పేరొందిన యూనివర్సిటీలలో ప్రధమ స్థానంలో ఉస్మానియా ఉంటే తదుపరి వరంగల్ కేంద్రంలోని కాకతీయ యూనివర్సిటీ ఉంటుంది. ఐనప్పటికి గత కొద్ది కాలంనుండి కాకతీయ యూనివర్సిటీలో పర్యవేక్షణ మరియు పరిపాలన అలాగే అర్హత గల విద్యార్థుల సీట్ల కేటాయింపులు.. ఇంకా ఎన్నో అక్రమ అవినీతి ఆరోపణలతో మారుమోగితున్నది. ఇప్పటికే ఇదే యూనివర్సిటీలో ఓ అసిస్టెంట్ రిజిస్టార్ అవినీతి నిరోధక శాఖ వలలో చిక్కుకోవడం కూడా జరిగింది. కాగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు యూనివర్సిటీ పరిపాలనపై, ఉన్నత అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# కాకతీయ విశ్వవిద్యాలయం..
# గందరగోళం

ఇటు వీసీపై విజిలెన్స్ .. అటు పార్ట్ టైం లెక్చరర్స్ పోరాటం

మరోవైపు పీహెచ్డి కేటగిరీ 2 అభ్యర్థుల ఆరోపణలు.. దానిపై నివేదికలు

నిత్య వివాదాలతో సతమతమవుతున్న విశ్వవిద్యాలయం



హన్మకొండ కేయు, మే 18 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తాటికొండ రమేశ్ పై విజిలెన్స్ ఎంక్వైరీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా వీసీ తాటికొండ రమేశ్ పదవీ కాలంలో జరిగిన అక్రమాల ఆరోపణలపై విచారణకు అధికారులు ముమ్మరంగా

మిగతా 2 లో



## తెలంగాణ కేబినెట్ సమావేశానికి ఈసీ బ్రేక్

ఎన్నికల కోడ్ నేపథ్యంలో కేబినెట్ భేటీకి అనుమతి నిరాకరణ

హైదరాబాద్, మే 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం సాయంత్రం కేబినెట్ భేటీ కానుందని రెండు రోజుల క్రితం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏపీ, తెలంగాణ మధ్య విభజన వివాదాలు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై చర్చించేందుకు మంత్రి మండలి సమావేశం కావాలని

మిగతా 2 లో



## కేబినెట్ సమావేశానికి పర్మిషన్ ఇవ్వకపోతే ఢిల్లీకి వెళ్తాము : సీఎం

సీఈసీని కలిసి కేబినెట్ భేటీ కోసం అనుమతి తీసుకుంటాం

అనుమంతించకపోవడంతో కీలక అంశాలు చర్చించలేకపోతున్నాం

వివరాలు 2 లో

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు అవకాశం




ఈనెల 22న అల్పపీడనం ఏర్పడే అవకాశం

మే 24 నాటికి వాయుగుండంగా మారే సూచనలు

భారత వాతావరణ శాఖ వెల్లడి

## పార్టీ ముఖ్య నేతలతో బీజేపీ ప్రధాన కార్యాలయానికి వస్తా



- మీకు కావాల్సిన వాళ్లను అరెస్ట్ చేసి జైల్లో పెట్టవచ్చు
- ప్రధాని నరేంద్రమోదీకి అర్వింద్ కేజ్రీవాల్ సవాల్
- పీఏ అరెస్ట్ పై స్పందించిన ఢిల్లీ సీఎం
- బీజేపీకి లొంగకపోవడంతో కక్ష్యసాధింపులంటూ ఆరోపణలు

## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్

- మెట్రో రైలు సేవల సమయాన్ని పొడిగించిన సంస్థ
- రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ మెట్రోలో మార్పులు



## భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డి అరెస్ట్

పోలీసులకు మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డిల మధ్య తీవ్ర వాగ్వాదం

బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత వాతావరణం

మేడ్చల్, మే 18 (తీన్మార్ న్యూస్) భూ వివాదం విషయంలో మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. మేడ్చల్ జిల్లా జీడిమెట్ల పరిధిలోని పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కోర్టు వివాదంలో ఉన్న ఓ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారని ఆరోపిస్తూ మాజీ మంత్రి మల్లారెడ్డి, అల్లుడు రాజశేఖర్ రెడ్డి ఆందోళనకు దిగారు. స్థలంలో వేసిన భారికెడ్లను మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి

మిగతా 2 లో

## ఆర్టీసీకి, మెట్రోకి సంబంధం లేదు

ప్రధాని మోదీ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్

ఫ్రీ బస్‌జర్నీ చేయడాన్ని పీఎం జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శలు

మెట్రోలో బోగీలు పెంచాలని విజ్ఞప్తి



.. వివరాలు 2లో



## పంట బీమా ప్రభుత్వమే చెల్లిస్తుంది

రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

రైతులకు ఇబ్బందులకు చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క వెల్లడి

.. వివరాలు 2లో




## GHMC ఆఫీసు ముందు కాంట్రాక్టర్ల ఆందోళన

1350 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని కాంట్రాక్టర్ల ఆవేదన

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్

పనులు బంద్ చేస్తామని హెచ్చరించిన కాంట్రాక్టర్లు

హైదరాబాద్, మే 18 (తీన్మార్ న్యూస్): GHMCఆఫీసు ముందు కాంట్రాక్టర్ల ఆందోళనకు దిగారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పని చేసినా గత ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా బకాయి పెట్టిందని కాంట్రాక్టర్లు చెప్పారు. ఏడాదిన్నర కాలంలోరూ. 1350 కోట్ల

మిగతా 2 లో

## తెలంగాణ కేబినెట్ సమావేశానికి ఈసీ బ్రేక్

**మొదటి పేజీ తరువాయి**

నిర్ణయించింది. అయితే, ఓ వైపు లోక్ సభ ఎన్నికల కోడ్, మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ సాగుతోన్న నేపథ్యంలో ఈసీ కేబినెట్ భేటీకి అనుమతి నిరాకరించింది. ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ ఎన్నికల సంఘం పేర్కొంది. కాగా, ఈ నెల 27న ఖమ్మం - వరంగల్ - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. అటు, లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనుంది. అనంతరం ఓట్ల లెక్కింపు ముగియనుంది.

## కేబినెట్ సమావేశానికి పర్మిషన్ ఇవ్వకపోతే ఢిల్లీకి వెళ్తాము : సీఎం

హైదరాబాద్, మే 18 (తీన్మార్ న్యూస్): ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వకపోవడంతో తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడ్డ సంగతి తెలిసిందే. అయితే దీనిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. సోమవారం వరకు ఈసీ పర్మిషన్ ఇవ్వకపోతే మంత్రులతో కలసి ఢిల్లీకి వెళ్తామని అన్నారు. సీఈసీని కలిసి కేబినెట్ భేటీ కోసం అనుమతి తీసుకుంటామని చెప్పారు. అయితే శనివారం సాయంత్రం 4 గంటలకు కేబినెట్ సమావేశం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని రేవంత్ సర్కార్ ఈసీని కోరింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందువల్ల సమావేశానికి పర్మిషన్ ఇచ్చేందుకు ఈసీ నిరాకరించింది. దీంతో ఈసీ కేబినెట్ సమావేశానికి అనుమంతించకపోవడం వల్ల కీలక అంశాలు చర్చించలేకపోతున్నామని సీఎం రేవంత్ అన్నారు. ఈ క్రమంలోనే కేబినెట్ భేటీ అనుమతి కోసం మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి సీఈసీ కలుస్తామని పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు అవకాశం

హైదరాబాద్, మే 18 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షం కురుస్తుందని తెలిపింది. వికారాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, శంకర్‌పల్లి ప్రాంతాల్లో భారీ వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో పాటు నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. నైరుతి బంగాళాఖాతంలో ఈనెల 22న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ చెప్పింది. ఇది మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో ఈనెల 23 వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. కోస్తాంధ్ర, తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వానలు కురిచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. దీంతో పాటు వానల సమయాల్లో ప్రయాణాలు చేసే ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇదిలా ఉంటే శనివారం మధ్యాహ్నం నుంచి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. ఇంకోవైపు ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## పార్టీ ముఖ్య నేతలతో బీజేపీ ప్రధాన కార్యాలయానికి వస్తా

న్యూ ఢిల్లీ, మే 18 (తీన్మార్ న్యూస్) ప్రధాని నరేంద్రమోదీపై, అధికార బీజేపీ ప్రభుత్వంపై ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిపక్ష నేతలను తొక్కేయడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన ఆరోపించారు. బీజేపీ బెదిరింపులకు ఆమ్ ఆద్మీ పార్టీ లొంగకపోవడంతో కక్ష్యసాధింపులకు పాల్పడుతోందని మండిపడ్డారు. అయినా ఆప్ భయపడదని హెచ్చరించారు. ఈ మేరకు స్వాతి మాలివాల్‌పై దాడి కేసులో తన పీఏ బిబవ్ కుమార్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేసిన అనంతరం కేజ్రీవాల్ తన ఎక్స్ ఖాతాలో ఒక వీడియోను పోస్టు చేశారు. మధ్యాహ్నం (ఆదివారం) 12 గంటలకు తమ పార్టీ ముఖ్య నేతలందరినీ తీసుకుని ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయానికి వస్తున్నానని, అక్కడ మీకు కావాల్సిన వాళ్లను అరెస్ట్ చేసి జైల్లో పెట్టవచ్చని కేజ్రీవాల్ సవాల్ చేశారు. బీజేపీ ఇప్పటికే మనీశ్ సిసోడియాను, సంజయ్ సింగ్‌ను జైల్లో పెట్టిందని, ఇప్పుడు నా పీఏను కూడా అరెస్ట్ చేసిందని ఆయన అన్నారు. రాఘవ్ చద్దా లండన్ నుంచి వస్తున్నాడని వాళ్లే చెబుతున్నారని, ఆయనను కూడా వీళ్లు జైల్లో పెడుతారని ఎద్దేవా చేశారు. ఆప్ నేతలు సౌరభ్ భరద్వాజ్‌ను, అతిషిని కూడా జైల్లో పెడుతామని వాళ్లే చెబుతున్నారని కేజ్రీవాల్ వెల్లడించారు. కేంద్రం ఇలా మా వెంట పడుతుండటం ఆశ్చర్యంగా ఉందన్నారు. మేం ఏం తప్పు చేశామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ చేయలేని విధంగా ఢిల్లీలో నాణ్యమైన విద్యను అందించడమే మేం చేసిన తప్పు. నగర పౌరుల కోసం మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటు చేసి మంచి వైద్యం, మందులు అందించడమే మేం చేసిన తప్పు. బీజేపీ అలా చేయలేదు. అందుకే మొహల్లా క్లినిక్‌లను బంద్ చేయాలని చూస్తోంది%ఎ%అని కేజ్రీవాల్ విమర్శించారు.

## ఆర్టీసీకి, మెట్రోకి సంబంధం లేదు

హైదరాబాద్, మే 18 (తీన్మార్ న్యూస్): ఉచిత బస్సు సౌకర్యాలపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. మహిళలు ఫ్రీ బస్‌జర్నీ చేయడాన్ని పీఎం జీర్ణించుకోలేకపోతున్నరు. కొన్ని రాష్ట్రాలు అక్కడ ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఈ అవకాశాన్ని కల్పిస్తున్నాయి. వాస్తవంగా ఆర్టీసీకి, మెట్రోకి సంబంధం లేదు. ఇప్పటికీ కూడా మెట్రోలో బోగీలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నం. ప్రధానమంత్రి రాజకీయ లబ్ధి కోసమే ఆలోచన చేస్తున్నరా? మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం విషయంలో మా ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేదు. కొత్త బస్సులు పెంచి పథకాన్ని మరింత ముందుకు తీసుకుపోతం. పీఎం మహిళలకు బస్సు సౌకర్యంపై ఆడిపోసుకోవడం బంద్ చేసుకోవాలి. ఇలా చిన్న చిన్న అంశాలపై మాట్లాడి ప్రధానమంత్రి స్థాయి దిగజార్చవద్దు అని సూచించారు.

## పంట బీమా ప్రభుత్వమే చెల్లిస్తుంది

తెలంగాణ బ్యూరో, మే 18 (తీన్మార్ న్యూస్): పంటలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లిస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు. రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైతులపై భారం పడనివ్వమని స్పష్టం చేశారు. ఈ సీజన్ నుంచే స్కీమ్ అమల్లోకి వస్తుందన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అకాల వర్షాలకు తడిచిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు వేగవంతం చేయాలని అన్ని జిల్లా కలెక్టర్లు, వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులుగా కురుస్తున్న వానలకు పంటనష్టం జరిగిందన్నారు. కల్లాలలో తడిసిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున చర్యలు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు.

## GHMC ఆఫీసు ముందు కాంట్రాక్టర్ల ఆందోళన

**మొదటి పేజీ తరువాయి**

బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే బకాయిలు చెల్లించకపోతే అన్ని పనులు బంద్ చేస్తామని కాంట్రాక్టర్లు హెచ్చరించారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. మా జీవనాధారమే ఇది అప్పులు తెచ్చి పనులు పూర్తి చేశాం. పెండింగ్ బిల్లులు రాకపోవడంతో అప్పల భారంతోపాటు జీవనం కష్టంగా మారిందంటున్నారు. కనీసం పిల్లల చదువులకు ఫీజులు చెల్లించలేని స్థితిలో ఉన్నామన్నారు. హైదరాబాద్ నగర పరిధిలో దాదాపు 2వేల మంది కాంట్రాక్టర్లు ఉన్నారు.. వారికి రావాల్సిన బిల్స్ రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

## ముగిసిన ధరణి కమిటీ భేటీ

*జూన్ 4 లోపు పెండింగ్‌లో ఫిర్యాదులను పరిష్కారానికి నిర్ణయం*

తెలంగాణ బ్యూరో, మే 18 (తీన్మార్ న్యూస్): ధరణి కమిటీ భేటీ ముగిసింది. ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో వచ్చిన అప్లికేషన్లపై సమీక్షించేందుకు కమిటీ శనివారం సచివాలయంలో భేటీ అయ్యింది. రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి కీలక సూచనలు ప్రతిపాదించింది. జూన్ 4వ తేదీలోగా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న లక్ష ఫిర్యాదులను పరిష్కరించాలని నిర్ణయించింది. ఇప్పటికే లక్షన్నర కంప్లైంట్‌లను పరిష్కరించినట్లు పేర్కొంది. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లో సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. దీంతో ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి సమస్యల పరిష్కారంపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా ధరణి పోర్టల్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది.

# కాకతీయ విశ్వవిద్యాలయం.. గందరగోళం

**మొదటి పేజీ తరువాయి**

చర్యలు చేపట్టారు. కాగా ప్రస్తుత కాకతీయ యూనివర్సిటీ వీసీ తాటికొండ రమేష్ పై అక్రమ నియామకాలు, బదిలీలు, తప్పుడు ప్రాజెక్టులకు అప్రూవల్స్ తదితర అంశాలపై ఉద్యోగ, విద్యార్థి సంఘాల నేతలు రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. అట్టి పిర్యాదుల వాస్తవ అవాస్తావ పరిశీలనకు రంగంలోకి దిగింది విజిలెన్స్ బృందం. వీసీపై విచారణకు ప్రభుత్వం స్పందించిన తీరు పట్ల యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు, విద్యార్థులు,



బాధితుల సర్వత్రా స్వాగతిస్తున్నట్లు వినికిడి.

**పీహెచ్డీ సీట్ల కేటాయింపులో అక్రమ.. అవినీతి ఆరోపణలు**

పీహెచ్డీ సీట్ల కేటాయింపులోనూ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనర్హులకు సీట్లు కేటాయించారని గతంలో విద్యార్థి సంఘాల నేతలు నిరసనలకు దిగారు. ఇప్పటికే వీసీ అవినీతి అక్రమాలపై పలుమార్లు ఫిర్యాదు చేశారు. టీపీసీసీ ప్రెసిడెంట్ హోదాలో కేయూకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి అప్పుడు హామీ ఇచ్చారు. వీసీపై ఫిర్యాదులు వెల్లువెత్తిన క్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం విచారణకు ఆదేశాలు జారీ చేశారు. కాగా పీహెచ్డీ సీట్ల కేటాయింపు అక్రమాలపై ఓ కమిటీ విచారణ చేపట్టి నివేదిక సమర్పించినప్పటికి నేటికీ స్పందన లేదు.

# పార్ట్ టైం లెక్చరర్స్ ఆందోళన

**మొదటి పేజీ తరువాయి**

కాకతీయ యూనివర్సిటీలో గత కొంత కాలంగా నిబద్ధతతో పనిచేస్తున్న పార్ట్ టైం లెక్చరర్స్ వారి సమస్య పరిష్కారానికి హామీలు నెరవేర్చకపోవడంతో ఆందోళనకు పునుకున్నారు. 40 గంటలకుపైగా రిజిస్ట్రార్ కార్యాలయం ఆందోళన చేశారు. రిజిస్ట్రార్ ఛాంబర్‌లోనే భోజనం చేయడంతో పాటు ఏకంగా రాత్రంతా అక్కడే బసచేశారు. విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ ఎంమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి యూనివర్సిటీకి చేరుకొని ఆందోళన చేస్తున్న వారి సమస్య పరిష్కారానికి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.





**అఫిడవిట్‌లు తెచ్చుకోండి ఆర్డర్‌లు ఇస్తామని హామి..?**

కేయూలో గత కొన్నేళ్లుగా టీచింగ్ ఫ్యాకల్టీ నియామకాలు నిలిచిపోయాయి. దీంతో కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ లెక్చరర్స్ విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌తో పాటు పార్ట్ టైమ్ లెక్చరర్స్ దాదాపు 126 మంది గత పదేళ్ళుగా పనిచేస్తున్నారు. పార్ట్ టైమ్ లెక్చరర్స్‌కు మాత్రం ఆరు నెలలకు ఒకసారి జీతాలు వస్తుంటాయి. ఇదే విషయాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా మంత్రులను కలిసి వారి గోడు వెళ్లబోసుకున్నారు. తప్పకుండా పరిష్కరిస్తామని చాలా సార్లు హామీ ఇచ్చినప్పటికీ పరిష్కారం మాత్రం కాలేదు. పార్లమెంట్ ఎన్నికల హడావుడి ముగియడంతో పార్ట్ టైం లెక్చరర్స్ అంతా కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రమేశ్‌ను కలిసి సమస్య పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన వీసీ మీరంతా అఫిడవిట్‌లు తెచ్చుకోండి ఆర్డర్‌లు ఇస్తామని హామి ఇచ్చారని బాధితులు





తెలిపారు. ఆనందంతో ఉప్పొంగిపోయిన పార్ట్ టైం లెక్చరర్స్ అంతా అఫిడవిట్‌లు తెచ్చుకున్నారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. వైస్ ఛాన్సలర్ మొఖం చాటేశాడు. దీంతో పార్ట్ టైం లెక్చరర్స్ అంతా రిజిస్ట్రార్‌ను కలిసి మీరైనా సమస్యను పరిష్కరించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధం ఇదీ నేను చేయలేను అని చేతులెత్తేశారని పార్ట్ టైం లెక్చరర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గురువారం ఉదయం నుండి దాదాపు 40 గంటల పాటు రిజిస్ట్రార్ ఛాంబర్‌లోనే అందరూ బైఠాయించారు. ఏకంగా రాత్రి భోజనాలు కూడా అదే ఛాంబర్‌లో చేశారు. అనంతరం రాత్రి అక్కడే బస చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అక్కడకు చేరుకుని సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. బాధితుల ఆవేదన విన్న ఎంమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం ప్రతిష్ఠను మసక బారేటట్టు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంటల తరబడి లెక్చరర్స్ ఆందోళన నిర్వహిస్తుంటే పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డిని నిలదీశారు. వైస్ ఛాన్సలర్ ఎందుకు ఇక్కడకు రాలేదని ప్రశ్నించారు. వీసీ రమేశ్ పదవీ విరమణకు ముందు పెద్ద సంఖ్యలో ఎందుకు ఆర్డర్స్ తీస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే పార్ట్ టైమ్ లెక్చరర్స్ సమస్యలు పరిష్కరించాలని రిజిస్ట్రార్ మల్లారెడ్డిని కోరారు. ప్రభుత్వ పరంగా ఏమైనా ఇబ్బందులు తలెత్తితే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని చెప్పారు.

## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్

హైదరాబాద్, మే 18 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్. హైదరాబాద్ మెట్రో రైలు సేవల సమయాన్ని సంస్థ పొడిగించింది. ఇప్పటివరకు టెర్మినల్ స్టేషన్ నుంచి రాత్రి 11 గంటల వరకు చివరి రైలు ఉండగా ఇప్పటి నుంచి చివరి రైలు 11.45 గంటలకు బయలుదేరనుంది. అది చివరి స్టేషన్‌కు 12.45 గంటలకు చేరుకుంటుంది. హైదరాబాద్ మెట్రో సర్వీసులు ప్రయాణికులకు మరింత చేరువయ్యేలా సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే ప్రతి సోమవారం ఉదయం 5.30 గంటలకే మెట్రో రాకపోకలు ప్రారంభం కానున్నాయి. మిగతా రోజుల్లో సాధారణంగానే ఉదయం 6 నుంచే సర్వీసులు నడుస్తాయి. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ మెట్రో ఈ మార్పులు చేసింది. ఈ పొడిగించిన వేళలు శుక్రవారం రాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి.

ఇదే విషయాన్ని ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ మురళీ వరదరాజన్ కూడా వెల్లడించారు. నార్సింగిలో తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రీన్ ఆన్వల్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సమ్మిట్-2024 జరిగింది. ఈ సందర్భంగా ద మొబిలిటీ ఫర్ టుడే అండ్ టుమారో అంశంపై మురళీ వరదరాజన్ ప్రసంగించారు. ప్రతి రోజూ మెట్రో సేవలను సగటున 4.5 లక్షల మంది ప్రయాణికులు వినియోగించుకుంటున్నారని మురళీ చెప్పారు. సగటు ట్రిప్ పొడవు 12.5 కిలోమీటర్లు అని తెలిపారు. ఇప్పటివరకు ఒక్క రోజులో అత్యధికంగా 5.5 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. నగరవాసుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల దృష్ట్యా మెట్రో సమయాన్ని మరో 45 నిమిషాల పాటు పొడిగించినట్లు వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో ఇప్పటివరకు ఉదయం 6 నుంచి 23.59 గంటల వరకు పనిచేసిందని తెలిపారు. ఈరోజు నుంచి మరో 45 నిమిషాల పాటు సేవలను పొడిగిస్తున్నామని అంటే అర్ధరాత్రి దాటిన తర్వాత 45 నిమిషాల పాటు పనిచేస్తుందని చెప్పారు. ప్రతి సోమవారం ఉదయం 5.30 గంటల నుంచే మెట్రో రాకపోకలు ప్రారంభం అవుతాయని ప్రకటించారు. మెట్రో ప్రయాణాన్ని ప్రజలు గర్వించదగ్గ ప్రయాణంగా మార్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హరిత ప్రయాణాన్ని ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## ఈ నెల 21తో ముగుస్తోన్న కేయు వీసీ పదవీకాలం

ముగ్గురు సభ్యులతో ముగ్గురి సెలెక్ట్ కోసం సెర్చ్ కమిటీ
వైస్ చాన్స్‌లర్ పదవి కోసం 149 అప్లికేషన్లు
ఆశావహుల్లో వర్కింగ్ ప్రొఫెసర్లు.. రిటైర్డ్ ప్రొఫెసర్లు

హన్మకొండ కేయూ, మే 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో హైదరాబాద్లోని ఉస్మానియా యూనివర్సిటీ తర్వాత అతి పెద్దది వరంగల్ కాకతీయ యూనివర్సిటీ. కేయూ వీసీ తాటికొండ రమేశ్ పదవీ కాలం ఈ నెల 21తో ముగుస్తోంది. దీంతో కేయూతో పాటు మరో తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలకు నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 10 యూనివర్సిటీల్లో వీసీల పోస్ట్ కోసం 312 మంది 1,382 అప్లికేషన్లు అందజేశారు. ఇందులో ఒక్క కాకతీయ యూనివర్సిటీ వీసీ పోస్ట్ కోసమే 149 అప్లికేషన్లు వచ్చాయి. ఈ పోస్ట్ కోసం గతంలో పది, పదిహేను మంది మాత్రమే పోటీ పడగా ఈ సారి 149 మంది పోటీలో ఉండడం గమనార్హం.

**1976 ఏర్పాటు నుండి 14 మంది వీసీల సేవలు**

కాకతీయ యూనివర్సిటీని 1976 ఆగస్ట్ 19న ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు 14 మంది వైస్ ఛాన్స్‌లర్లుగా సేవలు అందించారు. 12 జిల్లాల పరిధిలో విద్యాసంస్థలు కలిగిన కేయూలో 248 టీచింగ్ ఫ్యాకల్టీ ఉండగా, 622 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ఉన్నారు. ఈ యూనివర్సిటీ గతేడాది 'ఏ ప్లస్' న్యాక్ గ్రేడ్ సైతం సాధించింది. యూనివర్సిటీ రికార్డుల ప్రకారం 28 డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి. ప్రస్తుతం వీసీగా పనిచేస్తున్న తాటికొండ రమేశ్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియామకం అయ్యారు. ఆయన పదవీ కాలంలో మరో మూడు రోజుల్లో మ-ుగియనుంది.

**ఒక్క పోస్ట్‌కు 149 అప్లికేషన్లు**

కేయూ 15వ వైస్‌చాన్స్‌లర్ పోస్ట్ కోసం చాలా మంది తమ అప్లికేషన్లతో ప్రభుత్వం వద్ద క్యూ కట్టారు. ప్రొఫెసర్‌గా పదేండ్ల అనుభవం కలిగిన వారితో పాటు, రిటైర్డ్ ప్రొఫెసర్లు సైతం పోటీ పడుతున్నారు. కేయూ వీసీ పోస్ట్ కోసం తమ పేరును పరిశీలించాలంటూ ఏకంగా 149 మంది అప్లికేషన్ పెట్టుకున్నారు. ఇందులో కొందరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుత వీసీ తాటికొండ రమేశ్‌తో పాటు వివిధ యూనివర్సిటీల్లో వీసీలుగా పనిచేసిన బి.వెంకటరత్నం, ఎండీ.ఇక్బాల్ అలీ, ఖాజా అల్తాఫ్ హుస్సేన్‌తో పాటు ప్రొఫెసర్లు వడ్డె రవీందర్, మంద అశోక్‌కుమార్, మల్లారెడ్డి, తౌటం శ్రీనివాస్, బన్న అయిలయ్య ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

**ముగ్గురు సభ్యులతో సెర్చ్ కమిటీ**

యూనివర్సిటీ వీసీల నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం ముగ్గురు సభ్యులతో సెర్చ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులు వీసీ పోస్ట్‌కు అప్లై చేసుకున్న వారితో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో మీటింగ్ నిర్వహించనున్నారు. తర్వాత కేయూ వీసీ పోస్ట్ కోసం ముగ్గురి పేర్లను గవర్నర్‌కు పంపుతారు. అందులో ఒకరిని గవర్నర్ వీసీగా నియమిస్తారు. కాగా యూజీసీ రూల్స్ పాటించడంతో పాటు, రాజకీయాలకు అతీతంగా, అవినీతి మరకలు లేని సామాజిక స్పృహ ఉన్న వారికి కేయూ వీసీ పదవి అప్పగించాలని రిటైర్డ్, వర్కింగ్ ప్రొఫెసర్లు కూరపాటి వెంకటనారాయణ, సారంగపాణి, వీరన్న, తిరుణహరి శేషు కోరుతున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై సేఫ్టీ అథారిటీ సిఫారసులపై సీఎం ఆరా

*2019లోనే బ్యారేజీలకు ప్రమాదం ఉన్నట్లు నివేదికలో ఎన్‌డీఎస్ఏ స్పష్టం*

హైదరాబాద్, మే 18 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదికలోని సిఫారసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఎన్‌డీఎస్ఏ నివేదికపై భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు మంత్రివర్గ సహచరులతో చర్చించారు. ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ కుంగిపోవటం, సుందిళ్ల బ్యారేజీకి బుంగలు పడటం వంటి అంశాలను పరిశీలించిన ఎన్.డి.ఎస్.ఏ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇచ్చింది.



ఈ నివేదికలోని ముఖ్యమైన అంశాలు, సిఫారసులను అధికారులు వివరించారు. 2019లోనే బ్యారేజీలకు ప్రమాదం ఉన్నట్లు తేలిందని, రిపేర్లు, పునరుద్ధరణ చర్యలు చేపట్టినా ప్రాజెక్టుకు ముప్పు ఉండదని తోసిపుచ్చలేమని ఎన్‌డీఎస్ఏ నివేదికలో స్పష్టం చేసింది. మరో నెల రోజుల్లో వర్షాకాలం ప్రారంభమవుతున్నందున ఈలోగా తీసుకోవాల్సిన చర్యలపైనా కేబినేట్‌లో చర్చించాల్సి ఉంటుందని సీఎం అన్నారు. రిపేర్లు చేయడం లేదా ప్రత్యామ్నాయ మార్గాలేమైనా ఉన్నాయా, మరింత నష్టం జరగకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలనేది నీటి పారుదల విభాగం అధికారులతో కలిసి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. శనివారం నాటి కేబినేట్ భేటీ జరగకపోవటంతో ఈ కీలకమైన అంశాలపైనా చర్చించలేకపోయారు. త్వరలోనే మేడిగడ్డ, సుందిళ్ల, అక్కడి పంప్ హౌస్‌లను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

## తెలంగాణలో ఈఏపీసెట్ ఫలితాల విడుదల

హైదరాబాద్, మే 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఈఏపీ సెట్ ఫలితాలను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రీ విడుదల చేశారు. ఈఏపీ సెట్ లో అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్ లో 1లక్ష 432 మంది దరఖాస్తు చేసుకోగా 91,633 మంది పరీక్షకు హాజరయ్యారు. ఇంజనీరింగ్ విభాగంలో 2,54, 750 మంది దరఖాస్తు చేసుకోగా 2, 40,618 మంది హాజరయ్యారని అధికారులు తెలియజేశారు. మే 7 నుంచి 11 వరకు ఐదు రోజుల పాటు రెండు షిఫ్ట్ లలో ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన ఈ పరీక్షలకి అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్ లో 91.24 శాతం మంది హాజరు కాగా పరీక్షకు హాజరైన వారిలో 89.66 శాతం మంది క్వాలిఫై అయ్యారు. ఇక ఇంజనీరింగ్ విభాగంలో 94.45 శాతం విద్యార్థుల హాజరవ్వగా వారిలో 74.98 శాతం మంది క్వాలిఫై మార్కులు సాధించారు. ఫలితాల విడుదల అనంతరం బుర్రా వెంకటేషం మాట్లాడుతూ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ఫలితాలలో ఈ సంవత్సరం అబ్బాయిలే హవా చూపించారని, టాప్ 10 లో ఒకే అమ్మాయి అది కూడా 10వ ర్యాంక్ సాధించిందని, అలాగే ఇంజనీరింగ్, అగ్రి రెండు స్ట్రీమ్ లలోనూ ఏపీ విద్యార్థులదే మొదటి ర్యాంకు సాధించారని అన్నారు. ఇక ఇంజనీరింగ్ బి కేటగిరీ సీట్లను కూడా ఆన్లైన్ లోనే భర్తీ చేసే అంశాన్ని పరిశీలిస్తామని, ముందే సీట్లు భర్తీ చేసుకున్నట్టు పిర్యాదులు వస్తే కాలేజ్ లపై చర్యలు తీసుకుంటామని చెబుతూ శ్రీనిధి, గురునానక్ కాలేజ్ ల (ప్రైవేట్ వర్సిటీ) పై సీరియస్ చర్యలు ఉంటాయని తెలిపారు.

తర్వాత ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ ఎప్ సెట్ కి గత పదేళ్లలో ఎన్నడు లేనంతమంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంత వాతవరణంలో నిర్వహించినట్లు తెలిపారు. అలాగే గతంలో ఒక్కో షిఫ్ట్ లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాయగా ఈ సారి ఒక్కో షిఫ్ట్ కు 50 వేల మంది రాశారని అన్నారు. ఇక ఫలితాలపై విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు.

## భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డి అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి**

అనుచరులు తొలగించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు రంగప్రవేశం చేసి వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఉద్రిక్తత పరిస్థితి నెలకొనడంతో మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఇతరుల మధ్య భూ వివాదం నెలకొంది. రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదంటూ మరో 15 మంది పేర్కొంటున్నారు. కాగా శనివారం సర్వే నెం.82లోని స్థలంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి మరో 15మంది మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమిని కొనుగోలు చేశామని, కోర్టుసైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని 15మంది పేర్కొంటున్నారు. అయితే, స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకు పోలీసులు సర్దిచెప్పారు. అయితే, మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని పోలీసులకు 15మంది సభ్యులు ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ 14ఏళ్ల క్రితం మా అల్లుడు, నా కొడుకులు కలిసి ఈ ప్రాపర్టీ తీసుకున్నాం. ఓ మార్వాడి సేటు దగ్గరనుంచి మేము కొనుగోలు చేశామని మల్లారెడ్డి చెప్పారు. గతంలో ఇక్కడ ఒక ఫ్యాక్టరీ ఉండేది. కానీ, కరీంనగర్ చెందిన కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి ఈ ల్యాండ్ తమదని అంటున్నారు. ఈ సర్వే నెంబర్లో మొత్తం 17ఎకరాలు ఉంది. అందులో రెండు ఎకరాలకుపైగా నేను కొనుగోలు చేశాను. మేము కొనుగోలు చేసిన సర్వే నెంబర్లు వాళ్ల భూమేనంటూ చెబుతున్నారు. ఎనిమిదేళ్ల నుంచి పేట్ బషీరాబాద్ స్టేషన్ లో కేసుకు నడుస్తుంది. కరీంనగర్ కు చెందిన వాళ్లు నాలుగెకరాలు ఉందంటున్నారు. నిజంగా మీకు ఇక్కడ ల్యాండ్ ఉంటే సర్వే పెట్టుకోమని గతంలో చెప్పాను. కానీ, శుక్రవారం రాత్రి ల్యాండ్ లో వేసిన రేకుల షెడ్లు దౌర్జన్యంగా తొలగించారు. తమ ల్యాండ్ లో దౌర్జన్యం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. మా వాచ్ మెన్ల ఫోన్లను లాక్కున్నారు. మా జాగాలో మమ్మల్ని కూడా కూర్చొని ఇవ్వడం లేదు. మా దగ్గర దొంగ డాక్యుమెంట్లు లేవు. వాళ్లు అన్నట్లు నాలుగు ఎకరాల భూమి ఎక్కడుందో సర్వేచేసి చూపించండి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇంత దౌర్జన్యంగా నడుస్తుంది. ఇద్దరు ఎమ్మెల్యేలకు రక్షణ లేకపోతే ఎలా. సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తారని మల్లారెడ్డి ప్రశ్నించారు. మా ప్రభుత్వం పోయింది. చేసేదేమీ లేదని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు.

మల్లారెడ్డి ల్యాండ్ వివాదంలో ప్రత్యర్థివర్గంకు చెందిన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈసర్వే నెంబర్లు ఉన్న ల్యాండ్ మొత్తం తనదేనని మల్లారెడ్డి అంటున్నాడు. 82/1/88 మా సర్వే నెంబర్. 82/%ఖ% మల్లారెడ్డిది. ఎకరం 29 కుంటలు మల్లారెడ్డికి ఉంది. సర్వేచేస్తే ఎవరు ల్యాండ్ వాళ్లకి వస్తుంది. కానీ, మల్లారెడ్డి మాత్రం మొత్తం ఈ సర్వే నెంబర్లో ఉంది నాది అంటున్నారు. 2000 సంవత్సరంలో సర్వే జరిగింది. హైకోర్టు డైరెక్షన్లో డిప్యూటీ లీగల్ సర్వేయర్ ద్వారా సర్వే యించుకున్నాం. మల్లారెడ్డి ల్యాండ్ కు ఎలాంటి డాక్యుమెంటు లేవు. సర్వే కూడా చేయలేదు. మల్లారెడ్డి అనుచరులు మమ్మల్ని పోలీసోళ్ల ముందే కొట్టే ప్రయత్నం చేశారు. ఇదిలాఉంటే పోలీసులతో రాజశేఖర్ రెడ్డి వాగ్వివాదంకు దిగారు. నా ల్యాండ్ లో నేను ఉన్నాను. గతంలోకూడా పోలీసులకు ఫిర్యాదు చేశాం. మేము ఎవరి భూమిని ఆక్రమించలేదని అన్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మాజీ మంత్రి మల్లారెడ్డితో పాటు ఆయన అల్లుడు రాజశేఖరరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## మారణహోమానికి ఫుల్ స్టాప్ ఎప్పుడు

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య మొదలైన యుద్ధం 223 రోజులకు చేరింది. ఈ ఏడున్నర నెలల మారణహోమాన్ని ఆపేందుకు ఈజిప్టు, ఖతార్ ప్రతినిధుల మధ్యవర్తిత్వంలో ఈజిప్టు రాజధాని కైరోలో ఇటీవల చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో కాల్పుల విరమణ ఒప్పందానికి పాలస్తీనా ఉగ్రవాద సంస్థ.. హమాస్ సమ్మతి తెలపడంతో ఇక యుద్ధం ముగిసి, శాంతి నెలకొంటుందని అందరూ భావించారు. కానీ, అంతలోనే చర్చల నియమాలకు నీళ్లొదిలిన హమాస్, కీరమ్ షెలోమ్ సరిహద్దు క్రాసింగ్‌పై క్షిపణి దాడి చేసింది. ఈ దాడిలో ముగ్గురు ఇజ్రాయెల్ సైనికులు బలికావడం, తామే ఈ దాడి చేశామని హమాస్ ప్రకటించుకోవటంతో ఇజ్రాయెల్ తీవ్రంగా ప్రతిస్పందించింది. ' ఇక.. ఏ దేశం అండగా నిలిచినా, నిలవకున్నా..ఏ అంతర్జాతీయ సంస్థ మమ్మల్ని వెలివేసినా మా దేశాన్ని మేమే రక్షించుకోకుండా ఎవరూ ఆపలేరు' అంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ భీకర ప్రకటన చేశారు. దానికి కొనసాగింపుగా, గాజాకు ఆహారం, ఇతర మానవతా సాయం అందించే ఏకైక మార్గాన్ని మూసివేయాలని ఆయన ఆదేశించారు. మంగళవారం తెల్లవారుజాము సమయానికి ఇజ్రాయెల్ వాయుసేన భీకర దాడికి దిగి, రఫా–ఈజిప్టు సరిహద్దుకు ఆనుకుని ఉన్న పాలస్తీనా వైపు ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంది. ఇజ్రాయెల్ దాడుల కారణంగా గాజాలో మృతిచెందిన వారి సంఖ్య 34,736కి చేరిందని, మరో 78 వేల మంది గాయాల పాలయ్యారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది.తమ దేశంపై జరిగిన దాడికి తాము దీటుగా స్పందించామని, బాధిత దేశంగా ఉన్నప్పటికీ తాము ఖతార్, ఈజిప్ట్ దేశాల మధ్యవర్తిత్వాన్ని హుందాగా తాము అంగీకరించి చర్చలకు సిద్ధపడ్డామని, కానీ, హమాస్ మాటతప్పి తమమీద తాజాగా దాడిచేయటంతో చర్చల మీద తమకున్న ఆశలు ఆవిరయ్యాయని నెతన్యాహూ ప్రకటించారు. ఇంకా శాంతి, సంయమనం అంటూ గాజా నుంచి తాము వెనక్కి వస్తే, హమాస్ దళాలకు తిరిగి పుంజుకునేందుకు తగిన సమయం దొరుకుతుందని, దీంతో వారుఅనతి కాలంలో మళ్లీ సాయుధ, మిలిటరీ సంపత్తిని పెంపొందించుకుని, తమపై దాడికి దిగుతారనేది నెతన్యాహూ వాదిస్తున్నారు. ఈ క్రమంలోనే రఫాపై దాడికి ఇజ్రాయెల్ మంత్రివర్గం ఏకగ్రీవ ఆమోదం తెలపడంతో.. ఇజ్రాయెల్ సేనలు రఫా దిశగా సాగిపోతున్నాయి. ఇప్పటికే గాజాస్ట్రిప్ వైపున ఉన్న రఫా సరిహద్దులను ఆక్రమించుకున్న ఇజ్రాయెల్ సేనలు, హమాస్ స్థావరాలే లక్ష్యంగా దాడులకు రెడీ కావటంతో రఫాలో తలదాచుకుంటున్న లక్షల మంది శరణార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇజ్రాయెల్ సేనలు వారిని అక్కడి నుంచి ఖాళీ చేయిస్తూ, భీకర దాడికి సిద్ధం కావటం యావత్ ప్రపంచాన్ని కలవరపరుస్తోంది. శాంతి చర్చల కోసం నెలల తరబడి జరిగిన ప్రయత్నాలన్నీ తాజా పరిణామాలతో వృధాగా మారాయి.మరోవైపు రఫాపై ఇజ్రాయెల్ దాడులకు సిద్ధం కావటంతో ఐక్యరాజ్య సమితి తలపట్టుకుంటోంది. యుద్ధం కారణంగా శరణార్థులుగా మారిన వారికోసం ఐక్యరాజ్యసమితి సేకరిస్తున్న ఆహారం, ఔషధాలు వంటవన్నీ రఫాలోని గోదాముల్లో నిల్వ చేశారు.గాజా నగరాన్ని నేలమట్టం చేసిన ఇజ్రాయెల్, రాబోయే రోజుల్లో రఫా నగరాన్నీ సర్వనాశనం చేయకుండా ఊరుకోదని అంతర్జాతీయ సమాజం ఆందోళన చెందుతోందిచర్చలకు హమాస్ దిగిరావటానికి ఇదీ ఒక ప్రధాన కారణంగా ఉంది. మరోవైపు హమాస్ సాయుధులు జనంలో కలసిపోవటంతో వారిని పట్టుకోవటం ఇజ్రాయెల్‌కు తలకు మించిన భారంగా మారుతోంది. తాజా పరిణామాల నేపథ్యంలో కైరోలో నిలిచిపోయిన శాంతి చర్చల పునరుద్ధరణకు చర్చల మధ్యవర్తిగా ఉన్న ఖతార్‌తో చర్చించేందుకు అమెరికా గూఢచారి సంస్థ సీఐఏ డైరెక్టర్ బిల్ బర్న్స్ బయలుదేరినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. తాను సైతం చర్చలకు సిద్ధమేనని హమాస్ కూడా అంగీకరించిందని, ఈ మేరకు ఖతార్, ఈజిప్ట్ దేశాల మధ్యవర్తులకు హమాస్ సందేశాన్ని కూడా పంపినట్లుగా కూడా తెలుస్తోంది. ఇజ్రాయెల్ సైతం చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించినా, దాడులు ఆపబోమని తెగేసి చెప్పటమే గాక రఫా నగరం నుంచి పాలస్తీనియన్లు తక్షణం వెళ్లిపోవాలని విమానాల ద్వారా కరపత్రాలను వదలిపెట్టటంతో ఈ చర్చలు ముందుకు సాగవనే భయాలు పెరిగిపోతున్నాయి ఇజ్రాయెల్ తీసుకుంటున్న నిర్ణయాలతో ఇప్పటివరకు ఇజ్రాయెల్‌కు అన్నివిధాలా అండగా నిలిచిన అమెరికా పరిస్థితిలో కుడితిలో పడిన ఎలుకలా మారింది. ఇజ్రాయెల్ కనుక రఫా నగరంలో మారణహోమం సృష్టిస్తే, ఇజ్రాయెల్ మిత్రుడిగా తానూ నిందమోయాల్సి వస్తుందనే భయం ఆ దేశ పాలకుల్లో పెరుగుతోంది. అందుకే తరచూ ఇజ్రాయెల్‌ను హెచ్చరిస్తూ, కొన్ని ఆంక్షలు విధిస్తూ నెతన్యాహూ దూకుడును నియంత్రించేందుకు వైట్‌హౌస్ పెద్దలు నానా తిప్పలు పడుతున్నారు., ఇరుపక్షాలూ వివేకంతో ఆలోచించి, యుద్ధానికి స్వస్తి పలికి, చర్చలకు సిద్ధంకావాలని, ఈ మారణహోమం మరో ప్రపంచయుద్ధంగా మారకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి దేశం మీదా ఉందని ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తి చేస్తోంది.

# ప్రైవేట్ ఆస్పత్రి వైద్యం యమపురికి ప్రవేశ ద్వారం

- పేదలకు సర్కార్ వైద్యం అందని ద్రాక్షగా
- ప్రజల ప్రాణాలకు ఖరీదు కడుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్
- పేదోడిని దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్
- ప్రైవేట్‌కు రెఫర్ సామాన్యుల ఇక్కట్లు
- ఆపరేషన్లకే లక్షలు వసూలు - ప్రైవేటు డాక్టర్లు
- ఆరోగ్య కేంద్రంలో అరకొర సేవలపై మండిపడుతున్న మండలం ప్రజలు
- పట్టించుకోని అధికారులు పాలకులు
- కనీస సదుపాయాలు లేక జంకుతున్న పేదలు
- గర్భిణులకు తప్పని ఇబ్బందులు
- ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కోట్ల నిధులు





దేవరకద్ర ప్రతినిధి, మే 18(తీన్మార్ న్యూస్): కాసుల వేటలో పడ్డ ప్రైవేటు ఆస్పత్రులు ప్రజల ప్రాణాలతో చెలాగాటం ఆడుతున్నాయి. చిన్ని ఆపరేషన్లకే వేలు,లక్షలు వసూలు చేసే ప్రైవేటు డాక్టర్లు మనిషి ప్రాణాన్ని మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రతిరోజూ ఎక్కడో ఓ చోట ప్రైవేటు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఎవరో ఒకరు ప్రాణాలు విడుస్తూనే ఉన్నారు. తాజాగా సకాలంలో వైద్యం అందకపోవడంతో




తల్లి శిశువు మృతి చెందారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలనికి చెందిన భర్త వడ్డే శివ భార్య పావని దంపతులు శనివారం పురిటి నొప్పులతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడి నుంచి కొత్తకోట రాహుల్ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్ళారు. పుట్టిన బిడ్డ చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. సకాలంలో వైద్యం అందకపోవడం వల్ల పావని ఇద్దరు మరణించారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్టుగా పనితీరు
### - బీఎస్పీ నియోజకవర్గం నాయకులు సంతోష్ రెడ్డి

వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పనితీరు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్టుగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సరైన చికిత్స అందడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేరుకే ప్రభుత్వ ఆసుపత్రి కానీ సమయానికి చికిత్స అందడం లేదని, హాస్పిటల్ స్టాఫ్ కోసం, వారి జీతాల కోసమే నిర్మించినట్లు ఉందని, పెద్ద డాక్టర్ ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు వెళ్తాడో తెలియని పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు. దవాఖానకు వచ్చే రోగులతో సిబ్బంది దురుసుగా మాట్లాడుతున్నారని ఆరోపణలు చేశారు.

### సామాన్యుడికి నేటికీ సరైన వైద్యం అందని దుస్థితి
### - సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్



కోట్లు వెచ్చించి సర్కారీ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నా ఎన్ని ఆధునిక యంత్రాలు సమకూర్చినా సామాన్యుడికి నేటికీ సరైన వైద్యం అందని దుస్థితి. మండలంలో ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు కూడా లేని పరిస్థితి. అసలు సర్కారు దవాఖానాలపై అధిక శాతం మంది రోగులకు నమ్మకం కరవైంది. అయినా ప్రైవేట్‌కు వెళ్లలేని పేదలు దేవుడిపైనే భారం వేసి సర్కారు దవాఖానాల్లో చికిత్స పొందుతున్నారు. సర్కారీ దవాఖానాలో మందులుంటే, సిబ్బంది ఉండరు. సిబ్బంది ఉంటే సీనియర్ వైద్యులుండరు. కార్పొరేట్ ఆస్పత్రులకు వెళితే జేబుకు చిల్లు పడాల్సిందే.




పేద,మధ్య తరగతి ప్రజలు నాణ్యమైన వైద్యం అందక తల్లడిల్లుతున్నారు. ఈ దవాఖానలకు వెళితే ఉన్న జబ్బు మాటేమో కానీ కొత్త రోగాలను కొని తెచ్చుకోవాల్సిందేనంటున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడు అన్నట్లు ఉంది సర్కార్ దవాఖానా పరిస్థితి. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కోట్ల నిధులు వెచ్చించినా వైద్యుల ఇష్టారాజ్యంతో వైద్య సేవలు రోగులకు అందడం లేదు.

### పేదలకు సర్కార్ వైద్యం అందని ద్రాక్షగా
### - సీపీఎం మండలం కార్యదర్శి వెంకట్ రాములు

పేదలకు సర్కార్ వైద్యం అందని ద్రాక్షగా మారుతోంది. నాణ్యమైన వైద్యం అందని దుస్థితి నెలకొంది. దీంతో రోగులు అప్పు చేసి ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రాణాలు దక్కితే అదే పది వేలుగా భావిస్తూ సామాన్యులు ఉన్న ఆస్తులను అమ్ముకుని వైద్యం చేయించుకుంటున్నారు. ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్నా ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు.ప్రైవేటు ఆస్పత్రులు అడ్డగోలు దోపిడికి కేరాఫ్ అడ్రస్‌లుగా మారుతున్నాయి. మారుమూల గ్రామీణ ప్రజల అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని అవసరం లేకున్నా చిన్న రోగానికి సైతం అనేక వైద్యపరీక్షలు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ధనార్జనే ధ్యేయంగా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఆస్పతుల పుణ్యమా అని గ్రామీణ ప్రజలు ఇళ్లుగుళ్ల చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.

# గ్రూప్ 1 పరీక్షకి పకడ్బందీగా నిర్వహించాలి

### - అన్ని జిల్లాల కలెక్టర్లకు, జిల్లా పోలీస్ యంత్రాంగానికి ఆదేశాలు జారీ

భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 18(తీన్మార్ న్యూస్): గ్రూప్ –1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లుకు, పోలీసు సూపరింటెండెంట్లకు సూచించారు. శనివారం నాడు ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో వచ్చే జూన్ 9 వ తేదీన నిర్వహించబడే గ్రూప్ –1 ప్రిలిమనరీ పరీక్షకు చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షిసూ ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్ష నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రతి జిల్లాకు పరీక్షల నిర్వహణకు ఒక రీజనల్ కోఆర్డినేటను నియమించడం జరిగిందని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, రీజనల్ కోఆర్డినేటరు జాయింట్ కస్టోడియన్ గా ఉంటారని, వీరికి పోలీసు నోడల్ అధికారి సహకరిస్తారని, ప్రతి సెంటకు ఒక డిపార్టుమెంటల్ అధికారిని నియమించాలని, తహశీల్దార్ స్థాయి అధికారిని ఫ్లయింగ్ స్క్వాడ్స్ గా, ప్రతి వంద మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారిని నియమించాలని, ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు కూడా ఎలక్ట్రానిక్




వస్తువులు, గాడ్జెట్స్, సెల్ ఫోన్స్ వెంట తీసుకురాకుండా తనిఖీలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఎమర్జెన్సీ మందుల ఏర్పాట్లతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో నిబంధల మేరకు బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, పరీక్ష రోజు 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, అన్ని జీరాక్సు షాపులు బంద్ చేసి ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష రోజు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల కోసం అదనంగా, ప్రత్యేక ఆర్టిసి. బస్సులు నడపాలని, పరీక్షకు రెండు రోజుల ముందే కేంద్రాలలో పరిశుభ్రంగా పారిశుధ్య చర్యలు పూర్తి చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ సెక్యూరిటీ ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, పరీక్ష మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు, పరీక్ష అనంతరం స్ట్రాంగ్ రూముకు రవాణ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, వాహనాల కండీషన్ పూర్తి సామర్థ్యంతో ఉండేలా చూడాలని, ట్రాఫిక్ పైలట్ ఏర్పాటుతో రవాణా సాఫీగా అయ్యేలా పోలీసు శాఖ పర్యవేక్షించాలని సూచించారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్షా కేంద్రం ఉండేలా ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులకు నిబంధనల ప్రకారం అర్హులైన స్క్రైబ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులకు బయోమెట్రిక్ నిర్వహణ ఉంటుంది కాబట్టి సిబ్బందికి బయోమెట్రిక్ తీసుకునే విధానంపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో రెండు రోజుల ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. రీజనల్ కోఆర్డినేటర్లకు, సెంటర్ అబ్జర్వర్లకు, డిపార్టుమెంట్ ఆఫీసర్లకు, పోలీస్ నోడల్ అధికారులకు ఈనెల 22 వ తేదీన హైదరాబాదులో కూకట్ పల్లి జే ఎన్ టి యు కాంప్లెక్స్ లోని యు.జి.సి. ఆడిటోరియంలో బయోమెట్రిక్ విధానంపై శిక్షణ అందిస్తామని తెలిపారు. జూన్ 9 వ తేదీన ఉదయం 10–30 గంటల నుండి మధ్యాహ్నం 1–00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 9:00 గంటల నుండే కేంద్రాలలోనికి అనుమతించడం జరుగుతుందని, 10:00 గంటలకు గేట్లు మూసివేయాలని, ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించడం కుదరదని ఈ సందర్భంగా తెలియచేస్తూ అభ్యర్థులు తమ వెంట హాల్ టిక్కెట్ తో పాటు ఫోటో ఐడెంటిటీ కార్డు తీసుకురావాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.






# బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### - రామన్నపేట సహకార బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్

రామన్నపేట, మే 18(తీన్మార్ న్యూస్): బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట సహకార బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్ కోరారు. శనివారం మండల పరిధిలోని జనంపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ద్వారా పది నిమిషాల్లోనే నూతన ఖాతాలను తెరవటం తో పాటుగా ఎటువంటి డిపాజిట్ లేకుండా లాకర్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. 1 గ్రామ్ కు 50,000





లోన్ ఇవ్వడం జరుగుతుందని బంగారు తాకట్టుకు 20 లక్షల వరకు లోన్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. దాంతోపాటుగా భూమి తనకాపై విద్యార్థుల పై చదువులకు, కోళ్ల పెంపకం, డైరీ ఫార్మ్, ట్రాక్టర్, తోటల పెంపకం, హౌసింగ్ లోన్ లు ఇవ్వనున్నట్లు తెలిపారు. బ్యాంకులో లోన్ పొందిన రైతులు క్రాప్ లోన్సులు రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సాంబయ్య, సంఘ కార్యదర్శి జంగారెడ్డి, సిబ్బంది హనుమంతు, శ్రీనివాస్ సాలయ్య, లింగస్వామి బాలయ్య, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు నిర్లక్ష్యంపై రైతుల రాస్తారోకో



రాజాపేట, మే 18(తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోలు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని ఆరోపిస్తూ శనివారం రాజపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద రైతులు రాస్తారోకో చేసి తమ నిరసన వ్యక్తం చేసి ఆగ్రహించారు. ఈ సందర్భంగా రైతు దాచేపల్లి శ్రీనివాసు పలువురు రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పట్ల పాలకులు నిర్లక్ష్యం వహించడంతో ఆలస్యం అవుతుందని తూకం వేసిన ధాన్యం కూడా రైస్ మిల్లులకు తరలించడం లేదని అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోవడంతో పాటు మొలకలు రావడం కొట్టుకుపోవడం జరిగిందన్నారు. ప్రతి ధాన్యం గింజను ఎలాంటి షరతులు లేకుండా 500 రూపాయల బోనస్ అందిస్తూ వెంటనే కొనుగోలు చేసి డబ్బులు రైతులకు అందించాలని లేనిపక్షంలో ఆందోళన మరింత తీవ్రతరం చేసున్నట్లు హెచ్చరించారు.

# విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే సందర్భంగా వైద్య శిబిరం

గరిడేపల్లి, మే 18(తీన్మార్ న్యూస్): విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే సందర్భంగా శనివారం గరిడేపల్లి మండలంలోని రామచంద్రపురం అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అఖిల్ కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలకు గర్భిణీ స్త్రీలకు, పిల్ల తల్లులకు, వివిధ రకాల సీజనల్ వ్యాధులు, చిన్న పిల్లలకి వివిధ రకాల వ్యాధుల నుండి రక్షణ కోసం టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడూ వర్షాకాలంలో తరుచుగా వర్షం కురుస్తుంది కాబట్టి వాతావరణం చల్లగా ఉంటుంది కాబట్టి పిల్లలకు యాంటీ బయోటిక్స్ ఇంజెక్షన్ వేయించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని పలు రకాల సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలింతలు బరిగెల మాధవి, బరిగెల వీరమ్మ, పాతకోటి కరుణా, బరిగెల సరస్వతి, చిన్నపంగ ఉపేంద్ర, బత్తిని లక్ష్మమ్మ, చిన్నపంగు దుర్గమ్మ,



డాక్టర్ అఖిల్ కిషోర్, హెల్త్ సూపర్వైజర్ ఏం.మల్లయ్య, రామచంద్రపురం గ్రామ ఆశా వర్కర్లు బత్తిని పద్మ, ఆర్ శకుంతల, రామచంద్రపురం గ్రామ ఐసీడీఎస్ సిబ్బంది నందిపాటి మేరమ్మ, బరిగెల విజయ్ కుమార్, పోలే శ్రీకాంత్, పోలే శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# బొంగ్లూర్ పవన్ మోటార్స్ షోరూమ్ లో నూతన షిఫ్ట్ కార్ ప్రారంభోత్సవం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, మే 18(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో బొంగ్లూర్ లోని పవన్ మోటార్స్ షో రూమ్ లో నూతన షిఫ్ట్ కారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, న్యూ షిఫ్ట్ కారు లాంచింగ్ ను ప్రారంభించారు. అనంతరం పవన్ మోటార్స్ యాజమాన్యం శాలువా, పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికి, సత్కారించి, చిరు కానుకలను అందించారు. ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిసర ప్రాంతాల వారికి నాణ్యమైన, అతి తక్కువ ఖరీదులకు కార్లు అమ్ముతూ అందరిచేత శభాష్ అనిపించుకుంటూ నూతనంగా ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త షిఫ్ట్ కారు అమ్మకాలు





కూడా అతి సామాన్యులకు అందుబాటులో ఉండడం గర్వించదగ్గ విషయం అని పవన్ మోటార్స్ యాజమాన్యము అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎం ఎన్ ఆర్ యువసేన అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఎం ఎన్ ఆర్ యువసేన సభ్యులు, పవన్ మోటార్స్ యాజమాన్యం, సిబ్బంది, కొనుగోలు దారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇలాంటి ఆహార పదార్థాలు తింటే అంతే సంగతులు

- ఫేమస్ బేకరీ స్నాక్స్ లో బల్లి
- నిర్లక్ష్య ధోరణిలో ఫేమస్ బేకరీ నిర్వాహకులు
- మండిపడుతున్న కస్టమర్లు
- అధికారుల తనిఖీ లోపంతో పెట్రేగిపోతున్న ఆహార పదార్థాల నాణ్యత లోపం
- నెలల తరబడి ఉన్న స్నాక్స్ తింటే అనారోగ్యం పాలే అంటూ హెచ్చరిస్తున్న డాక్టర్లు
- అధికారులకు ప్రజారోగ్యం పై పట్టింపేది
- నేరేడుచర్ల లో గతంలో వైన్స్, ఫాస్ట్ ఫుడ్ లో బొద్దింకలు
- ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ లేకపోవడంతో జోరుగా కల్తీ
- నాణ్యత లోపంగా ఆహార పదార్థాల అమ్మకాలు






నేరేడుచర్ల, మే 18(తీన్మార్ న్యూస్): పెద్దలు చిన్న పిల్లలు ఇష్టంగా తినే బేకరీ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో రోజు రోజు కి నాణ్యత ప్రమాణాలు తగ్గుతున్నాయి. కస్టమర్ల అమాయకత్వాన్ని క్యాష్ చేసుకుంటూ వారికీ రోజుల తరబడి నిల్వ ఉన్న ఆహార పదార్థాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. వివరలలోకి వెళితే నేరేడుచర్ల పురపాలక లో జాన్ పహాడ్ రోడ్డు లో ఉన్నటువంటి ఫేమస్ బేకరీలో శనివారం కొందరు కస్టమర్లు స్నాక్స్ తిందామని తీసుకోని చూడగా అందులో చనిపోయిన బల్లి కనపడడంతో కస్టమర్లు ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యారు. నెలల తరబడి నిల్వ ఉంచిన కార,భూంది స్నాక్స్ బుజు పట్టి ఉండడంతో కస్టమర్లు నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. చిన్న పిల్లలు తినే ఆహార పదార్థాలు నిర్లక్ష్యంగా బుజు పట్టి వుండడంతో కస్టమర్లు నిర్వాహకులపై మండిపడ్డారు. బేకరీ నిర్వాహకులు నిర్లక్ష్య ధోరణి మానుకొని ప్రమాణాలు పాటించాలని కోరారు. నెలల తరబడి ఉన్న పదార్థాలు నిల్వ ఉంచి అవి కస్టమర్లకు అమ్మితే అవి తిన్న వారు అనారోగ్యలకు గురవుతారని ఇలాంటి బేకరీలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్యాల దృష్ట్యా అధికారులు స్పందించి పురపాలక పరిధిలో నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ఆత్మకూర్, మే 18(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన అడ్మిషన్ ప్రారంభమైనమని తెలిపారు. ప్రభుత్వ 2024 25 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు ప్రిన్సిపాల్ డిఎస్ రాజేశ్వరరావు తెలిపారు. ఆత్మకూరు, అమర చింత మండలాల్లోని విద్యార్థులకు అందుబాటులో కోర్సులు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ బైపీసీ గ్రూపు కోర్సులు ఉన్నాయని, తెలుగు మీడియం ఎంపీసీ బైపిసి హెచ్ఈసిఎస్సి ఒకేషనల్





వాటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన అందిస్తున్నామని అన్నారు. అర్హులైన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా లేదో ఆఫ్లైన్ ద్వారా అప్లై చేసుకోవచ్చని తెలిపారు.

# ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్ల పై కలెక్టర్ సమీక్షా సమావేశం

**- వివిధ దశల్లో కావల్సిన సిబ్బంది నియామకానికి ఏర్పాట్లు**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 18(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండిగే అధికారులతో శనివారం నాడు సమీక్షించారు. కౌంటింగ్ కేంద్రంలో ఫర్నీచర్ ఏర్పాట్లు, పత్రాల సీలింగ్, వివిధ దశలలో కావలసిన సిబ్బంది నియామకం, ఉత్తర్వులు, స్కానింగ్ పనులు, లేబర్, సూపర్వైజర్ల ఏర్పాట్లపై, కేంద్రాలలో కావలసిన వసతులు ఇంటర్నెట్, పవర్ సప్లయ్, త్రాగునీరు, టాయిలెట్స్, టెంట్లు, బ్రేక్ఫాస్ట్, లంచ్, స్నాక్స్, తదితర ఏర్పాట్లు, కౌంటింగ్ స్టాఫ్ ర్యాండమైజేషన్, శిక్షణ, తదితర కార్యక్రమాల పట్ల తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్షాలోమ్, రెవిన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్రెడ్డి, భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామాంజనేయులు రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రామ్మూర్తి, డి.టి.





సురేష్, ఆర్.ఐ. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు ఓపెన్ చేసే వరకు యూనిఫాం లు సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ**

**- అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన పనులు పరిశీలన**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 18(తీన్మార్ న్యూస్): పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు వచ్చే జూన్ 12 వరకు యూనిఫామ్ డ్రెస్సులు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శనివారం నాడు ఆయన యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ మండల పరిషత్, జిల్లా పరిషత్ హైస్కూళ్లలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన త్రాగునీరు ఏర్పాట్లు, టాయిలెట్స్, విద్యుద్దీకరణ, తరగతుల మరమ్మత్తు పనులను పరిశీలించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి మౌళిక వసతులు కల్పించి విద్యార్థులను కొత్త విద్యా సంవత్సరంలోనికి ఆహ్వానించాలని





ఆదేశించారు. మల్లాపురంలో విద్యార్థులకు డ్రెస్సులు కుడుతున్న స్వయం సహాయక మహిళా సంఘం ద్వారా నడుపబడుతున్న మహాలక్ష్మి కుట్టు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ జిల్లాలో 673 ప్రభుత్వ, ఎయిడెడ్, కస్తూరిబా, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలకు 51,848 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్టిచింగ్ కోసం అన్ని మండల కేంద్రాలకు యూనిఫామ్ క్లాత్ పంపించడం జరిగిందని, 541 స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా యూనిఫామ్ డ్రెస్సులు కుట్టించి పాఠశాలలు ప్రారంభమయ్యే జూన్ 12 నాడు విద్యార్థులకు అందించేటట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఏం.ఏ.కృష్ణన్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ హైస్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు వైష్ణవి, మండల పరిషత్ హైస్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సంధ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వాసవి మాతా జయంతి

**- సామూహిక కుంకుమార్చనలు**

నేరేడుచర్ల, మే 18(తీన్మార్ న్యూస్): వాసవి మాత జయంతిని నేరేడుచర్ల లో శనివారం వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ పద్మ దంపతులు విరాళంగా ఇవ్వగా ప్రసాదాలు, చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మీనారాయణ, జూన్ చైర్మన్ వీరవల్లి శ్రీలత, వాసవి క్లబ్ అధ్యక్షుడు గేల్లీ లక్ష్మీ నరసింహారావు, ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరు శ్రీనివాస్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గెల్లీ లక్ష్మీ ప్రసన్న, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, సోమప్ప ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, మాజీ జోన్ చైర్మన్ గెల్లి మహాలక్ష్మి, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఊటుకూరి నటరాజ్, వీరవల్లి కోటేశ్వరరావు, తడకమల్ల పరమేశం, పాల్వాయి గోపాలకృష్ణ, భువనగిరి అంజయ్య, నీలా



శ్రీనివాసరావు, గుంటూరు శీను, మాశెట్టిమోహన్, ఓరుగంటి శ్రీనివాసరావు, పోతుగంటి సత్యనారాయణ, చందా కిషన్, భువనగిరి కళావతి, నీలా కళ్యాణి, పోలిశెట్టి ధనలక్ష్మి, రేపాల రాజ్యలక్ష్మి, పొతుగంటి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# సాయి మందిరంలో హనుమాన్ మాలాధారణ భక్తుల సామూహిక భజన, అన్నప్రసాద కార్యక్రమం

రాజాపేట, మే 18(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం హనుమాన్ మాల ధారణ భక్తులు సామూహిక భజన, ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరు నాగభూషణం చిన్న కుమారుడు, ఎస్సీ గ్రూప్స్ బిల్డర్ డెవలపర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్ గుప్తా సహకారంతో హనుమాన్ మాలాధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు వందమంది వివిధ గ్రామాలకు చెందిన హనుమాన్ భక్తులు ఈ పూజలో పాల్గొన్నారు. మొదటగా సామూహికంగా భజనలు చేసి భక్తి గీతాలతో శ్రీ స్వామివారిని కొలిచారు. సిద్ధిపేటకు చెందిన గందె శ్రీనివాస్ శ్రీ స్వామివారికి నైవేద్య సమర్పణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ట్రస్ట్ మరియు అభివృద్ధి సేవ కమిటీ సభ్యులు హనుమాన్ మాల ధారణ భక్తులకు అన్న ప్రసాద వితరణ భిక్షా కార్యక్రమాన్ని చేపట్టారు. బెజుగం రాజేశ్వర్, ఠాకూర్ స్వరన్ పాల్ సింగ్, బుడమ సత్యనారాయణ, నంగునూరు రాజేశ్వర్, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, పెద్ది సంతోష్, బెజుగం శేఖర్, గంగిశెట్టి రాజు, సోమసాని చంద్రం, చిన్నం చంద్రశేఖర్, కోనూరు బిక్షపతి తదితరులు ఉన్నారు. అనంతరం హనుమాన్ భక్తులు మాట్లాడుతూ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారని అభినందనలు తెలియజేశారు.







# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**- మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

దేవరకద్ర ప్రతినిధి, మే 18(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండల కేంద్రంలో బాలింత వడ్డె పావని కొత్తకోట రాహుల్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ పావని మరియు పుట్టిన బిడ్డ ఇద్దరు మృతి చెందాడంతో దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి పిలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యాక్రమంలో మండల అధ్యక్షులు గజ్జెల నాగన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, వడ్డె బాలస్వామి, యూత్ వైస్ ప్రెసిడెంట్ వడ్డె భాను, ఎక్స ఎంపీపీ మహాదేవ్ గౌడ్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ వెంకట్ నారాయణ,



నెల్వడి విజయ్, వడ్డె రాజు, గోవిందహల్లి రాములు, రమేష్, వడ్డె కురుమన్న, తదితరులు పాల్గొని సంతాపం తెలియజేసారు.

# జెట్ స్పీడ్ లో బంగారం..



ముంబై: బంగారం ధరలు మళ్లీ జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నాయి. గత కొన్ని రోజులుగా కాస్త శాంతించినట్లు కనిపించినా గోల్డ్ రేట్స్ ఇప్పుడు మళ్లీ ఓ రేంజ్‌లో పెరిగిపోతున్నాయి. తాజాగా బంగారం సరికొత్త మార్కును దాటేసింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర ఏకంగా రూ. 74 వేల మార్కును దాటేసింది. దీంతో ఈ ఏడాది చివరి నాటికి రూ. 80 వేల మార్కును చేరుకోనుందన్న నిపుణుల వాదనకు బలం చేకూర్చినట్లవుతోంది. మరి దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరాల్లో శుక్రవారం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం..

- న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 68010గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 74180 వద్ద కొనసాగుతోంది.
- దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67860గా ఉంగా ఉండగా 24 క్యారెట్ల బంగారం ధర రూ. 74030 వద్ద కొనసాగుతోంది.
- ఇక బెంగళూరులో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 67,860గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 74030గా ఉంది.
- కేరళలలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 67,860 కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 74030 వద్ద కొనసాగుతోంది.

తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు..

- హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67,860 కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 74030 వద్ద కొనసాగుతోంది.
- విజయవాడలోనూ 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67,860కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 74030 వద్ద కొనసాగుతోంది.
- సాగర నగరం విశాఖలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 67,860కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 74030 వద్ద కొనసాగుతోంది.

వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

వెండి కూడా బంగారం దారిలోనే నడుస్తోంది. వెండి ధరల్లోనూ పెరుగుదల కనిపించింది.

కిలో వెండిపై రూ. 100 వరకు పెరిగి రూ. 89,200కి చేరింది. ఇక ఢిల్లీలో తోపాటు ముంబయి, కోల్‌కతా, పుణె వంటి నగరాల్లో కిలో వెండి ధర రూ. 89,200 వద్ద కొనసాగుతోంది. అలాగే చెన్నైతో పాటు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 92,600 వద్ద కొనసాగుతోంది.

# సోలార్ ప్లాంట్ నిర్మాణానికి స్థల సేకరణ చేయాలి

### జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి: సోలార్ ప్లాంట్ నిర్మాణానికి స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తహసిల్దార్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశపు హాలులో సోలార్ ప్లాంట్ నిర్మాణానికి స్థల సేకరణ, మహాదేవపూర్ – సిరోంచ జాతీయ రహదారి నిర్మాణానికి సిఏ ల్యాండ్, మీ సేవా కేంద్రాల దరఖాస్తులు, ధరణి సమస్యలు పరిష్కారంపై తహసిల్దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మండలాల్లో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన భూమిని పరిశీలించాలని ఆయన సూచించారు. మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. మీ సేవ ద్వారా అందించే సేవలకు. ప్రభుత్వం సూచించిన ప్రజల నుండి నామ మాత్రపు రుసుము మాత్రమే తీసుకోవాలని అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మహాదేవపూర్ – సిరోంచ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన అటవీ భూమికి బదులుగా ప్రభుత్వ భూమి అప్పగించాల్సి ఉన్నందున తహసీల్దార్లు గుర్తించిన భూములను అటవీ, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్త సర్వే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, ఈడియం శ్రీకాంత్, అన్ని మండలాలు తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ రైస్ ను పట్టుకున్న పోలీసులు

సిద్దిపేట: గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అహ్మదిపూర్ గ్రామ శివారులో తోట ప్రవీణ్ తండ్రి బుచ్చయ్య, గ్రామం అహ్మదిపూర్, అతను తన ఆటో నెంబర్ టి ఎస్ 11 యూఏ –2756 గలదానిలో 15 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం. తరలించుచుండగా పట్టుకొని విచారించగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిస్తున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది గజ్వేల్ పోలీసులు పట్టుకున్నారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ మృతి

### – రోడ్డు ప్రమాదం నుంచి బయటపడి ..!
### మరో కారు ఢీకొని దుర్మరణం

హైదరాబాద్: అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజినీర్ అబ్బరాజు పృథ్వీరాజ్(30) దుర్మరణం పాలయ్యారు. విద్యుత్తు శాఖ రిటైర్ ఉద్యోగి అబ్బరాజు వెంకటరమణ కుటుంబం హైదరాబాద్ చైతన్య పురి పోలీసు స్టేషన్ పరిధిలోని అలకాపురిలో స్థిరపడింది. అబ్బరాజు వెంకటరమణ 2021 లో రెండేళ్ల కిందటే అనారోగ్య కారణంగా మృతి చెందారు. వెంకటరమణ కుమారుడు పృథ్వీరాజ్ ఎనిమిదేళ్లుగా యూఎస్ లోని నార్త్ కరోలినాలో అడ్బో సాఫ్ట్వేర్ కంపెనీ లో ఇంజినీర్ గా పనిచేస్తున్నారు. 2022 సంవత్సరంలో ఏప్రిల్ 21న శ్రీప్రియ తో వివాహం జరిగింది. భార్యతో కలిసి బుధవారం కారులో వెళ్తూ... వర్షం కారణంగా ముందు వెళ్తున్న మరో కారును ఢీ కొట్టారు. అది పల్టీలు కొట్టడం, తమ కారులో బెలూన్లు తెరుచుకోవడంతో దంపతులిద్దరూ సురక్షితంగా బయటపడ్డారు. ..భార్యను కారులోనే కూర్చోబెట్టి... బయటికి వచ్చిన పృథ్వీరాజ్ ప్రమాద ఘటనపై పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం చెరవేస్తుండగా వేగంగా వచ్చిన మరో కారు ఆయన్ని ఢీకొట్టింది. దాంతో ఘటనాస్థలిలోనే ప్రాణాలు విడిచారనీ తల్లి, చెల్లెలు కన్నీరుమున్నీరుగా విలపించారు.. మాకు ఉన్న ఒక తోడు కూడా లేకుండా, మమ్మల్ని చూసుకునే వారు ఎవరూ లేరని విలపిస్తున్నారు.. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఆదివారం హైదరాబాద్ కు తీసుకురానున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

# అంగన్వాడీ టీచర్ హత్యాచారం

వరంగల్, మే 18: ములుగు జిల్లాలో రెండు రోజుల క్రితం జరిగిన అంగన్వాడీ టీచర్ మర్డర్ మిస్టరీ సంచలనం సృష్టించింది. విధులు ముగించుకొని ఇంటికి బయలుదేరిన ఆ మహిళ తాడ్వాయి శివారు అడవిలో దారుణంగా హత్యకు గురైంది. ఈ మర్డర్ మిస్టరీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తాడ్వాయి పోలీసులు 48 గంటల వ్యవధిలోనే ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్?కు తరలించారు.ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన రడం సుజాత అనే మహిళ తాడ్వాయి మండలం కాటాపూర్?లో అంగన్ వాడీ టీచర్?గా విధులు నిర్వహిస్తుంది. విధులు ముగించుకొని ఇంటికి బయలుదేరిన సుజాత ఎంతసేపటికీ ఇంటికి రాలేదు. అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరుపుతున్న క్రమంలోనే సుజాత శవమై విగతజీవిగా కనిపించింది. తాడ్వాయి మండలం నాంపల్లి శివారు అడవిలోకి తీసుకెళ్ళి చున్నీతో గొంతు నులిమి హత మార్చారు. ఈ హత్యకు ముందు ఆమెపై అత్యాచారం జరిగిన ఆనవాళ్లు గుర్తించారు. అంగన్ వాడీ టీచర్ మర్డర్ మిస్టరీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి కేవలం 48 గంటల వ్యవధిలోనే డిటెక్ట్ చేశారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఛ టెక్నికల్ డేటా ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు వివరాలు మీడియా ముందు వెల్లడించారు.నిందితులు ఇద్దరూ ఏటూరునాగరం మండలం రొయ్యూర్ గ్రామానికి చెందిన రామయ్య, జంపయ్యగా గుర్తించారు. కాటపూర్?లో విధులు ముగించుకొని బస్సు కోసం ఎదురు చూస్తున్న సుజాత బస్సు మిస్సవడంతో రామయ్య తన బైక్?పై తీసుకెళ్ళాడు. మార్గమధ్యలో తన స్నేహితుడు జంపయ్యతో కలిసి అత్యాచారం చేసి హత్యకు పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు. హత్య అనంతరం ఆమె మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడు, ఏటీఎం కార్డు అపహరించుకు పోయారు. సీసీ కెమెరా ఫుటేజ్?తో పాటు, కాల్ డేటా ఆధారంగా పోలీసులు అత్యంత చాకచక్యంగా ఈ మర్డర్ మిస్టరీని ఛేదించారు. 48 గంటలలోపే మర్డర్ మిస్టరీని ఛేదించిన తాడ్వాయి ఎస్ఐ అండ్ టీమ్ ?ను జిల్లా ఎస్పీ శబరీష్, డీఎస్పీ రవీందర్ అభినందించారు.

# దామెరలో బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

### ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ సమావేశం




పరకాల, మే 18 (తీన్మార్ న్యూస్): వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా దామెర మండలంలోని ఏ.ఎన్.ఆర్.గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ పరకాల నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, వరంగల్ ఎంపీ అభ్యర్థి డా.సుధీర్ కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ పట్టభద్రులు, బిఆర్ఎస్ నాయకులు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పర్యవేక్షించిన జిల్లా అదనపు కలెక్టర్



ములుగు, మే 18 (తీన్మార్ న్యూస్): జిల్లాలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ పరిశీలించారు. శనివారం ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలలో జరుగుతున్న అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ డిఆర్డిఏ శ్రీనివాస్ కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తాగునీటి సంపులు, మరుగుదొడ్లను పరిశీలించి, పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. అలాగే వాష్ ఏరియా బేసిన్ లలో ట్యాప్ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యుత్తు, కాంపౌండ్ వాల్, గేట్, తదితర మౌలిక సదుపాయాలపై ఆరా తీసి, తగిన సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీని పరిశీలించి గడులోపు పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఏ బాలస్వామి, వాజేడు, తాడ్వాయి, వెంకటాపురం మండలాల ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్-విజయవాడ వాహనదారులకు గుడ్‌న్యూస్



హైదరాబాద్ : ఎప్పుడూ రద్దీగా ఉండే హైదరాబాద్–విజయవాడ హైవేపై వెళ్లే వాహనదారులకు శుభవార్త. హైవేపై ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడుతోంది తెలంగాణ సర్కారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర, జాతీయ రహదారుల అధికారులతో ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే ఎన్‌హెచ్ 65 రహదారిపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు కారణాలను సమావేశంలో చర్చించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ రహదారిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. హైవేలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న 17 బ్లాక్ స్పాట్ ప్రాంతాలను అధికారులు వివరించారు. చౌటుప్పల్, పెదకాపర్తి, చిట్యాల, కట్టంగూర్, ఇనుపాముల, టేకుమట్ల, జనగామ క్రాస్ రోడ్స్, ఈనాడు జంక్షన్, దురాజ్ పల్లి జంక్షన్, ముకుందాపురం, అకుపాముల, కోమరబండ క్రాస్ రోడ్స్, కటకం గూడెం, మేళ్ల చెరువు, శ్రీరంగాపురం, రామాపురం క్రాస్ రోడ్స్, నవాబ్?పేట జంక్షన్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. బ్లాక్ స్పాట్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించిన సందర్భంగా.. సైన్ బోర్డులు, వేగ నియంత్రణ వంటి చర్యలను వెంటనే చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. రహదారిపై కొన్నిచోట్ల ఆరులేన్ల నిర్మాణం, జంక్షన్ల అభివృద్ధి, అండర్ పాస్?లు, సర్వీసు రోడ్ల నిర్మాణం వంటి ప్రణాళికలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రహదారులను యాక్సిడెంట్ ఫ్రీ గా మారుస్తామ న్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులను కూడా త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులకు దిశానిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఆర్ఆర్ఆర్ రాష్ట్ర భవిష్యత్తును మార్చే సూపర్ గేమ్ ఛేంజర్ అని మంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ను త్వరితగతిన పూర్తిచేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# అత్తా, భర్తపై దాడి చేయించిన భార్య

హైదరాబాద్: బేగంబజార్ పోలిస్ స్టేషన్ పరిధిలో కట్టేల మండీ సమీపంలో భర్త, అత్త పై భార్య బంధువులతో దాడి చేయించింది.ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అత్తను చంపేస్తే ఆస్తి ,ఆమె ఇన్సూరెన్స్ సొమ్ము లు వేస్తాయని ప్లాన్ వేసినట్లు అనుమానిస్తున్నారు. ఇంట్లోకి చొరబడి విచక్షణారహితంగా దుండగులు దాడి చేసారు. డైల్ 100కు ఫోన్ చేసిన స్పందించలేదని బాధితుల తరుపువారు చెబుతున్నారు. స్దానికులు చూస్తుండగానే.. కత్తులు కర్రలతో విచక్షణారహితంగా దాడి జరిగింది. దాడి ఘటన. సీసీటీవీ ఫుటేజ్ లో రికార్డ్ అయింది. తల్లి గంగా కొడుకులు రామేశ్వర్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# ఎయిర్ టాక్సీ సేవల్లోకి డ్రోగో డ్రోన్స్

### – డి జి సి ఏ అనుమతులకు దరఖాస్తు
### – వచ్చే ఏడాదికి 200 కోట్ల ఆదాయం లక్ష్యం
### క్రిషి 3 ప్రో డ్రోన్ కు అనుమతిచ్చిన డి జి సి ఏ
### 30 లక్షల ఎకరాల్లో క్రిమిసంహారక మందుల
### – పిచికారీకి ఇఫ్కోతో డ్రోగో డ్రోన్స్ ఒప్పందం
### జిల్లా, మండల కేంద్రాల్లో డ్రోన్ సర్వీస్ హబ్ ఏర్పాటు లక్ష్యం
### – డ్రోగో సి ఈ ఓ యశ్వంత్ బొంతు

హైదరాబాద్, మే 18: ఎయిర్ టాక్సీ తో పాటు అత్యవసర వైద్య సేవ లు అందించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు డ్రోగో డ్రోన్స్ సి ఈ ఓ యశ్వంత్ బొంతు తెలిపారు. దేశ వ్యాపితంగా 30 లక్షల ఎకరాల్లో క్రిమిసంహారక మందుల పిచికారీకి ఇఫ్కో తో ఒప్పందం చేసుకోవటంతో పాటు వ్యవసాయ రంగంలో విస్తృతమైన సేవలు అందించే కృషీ 3 డ్రోన్ కు పౌర విమానయాన సంస్థ డైరెక్టర్ జనరల్ (డి జి సి ఏ ) అనుమతులు లభించిన నేపథ్యంలో శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తమ సంస్థ భవిష్యత్ ప్రణాళికల గురించి ఆయన వివరించారు. సర్వే, మ్యాపింగ్, ఉత్పత్తుల రవాణా మరికొన్ని ఇతర రంగాలకు తమ సంస్థ డ్రోగో డ్రోన్స్ సేవలను విస్తరిస్తామని తెలిపారు. దేశ వ్యాపితంగా ముఖ్యమైన జిల్లా కేంద్రాల్లో, ఆ తరువాత మండల కేంద్రాల్లో డ్రోన్ సర్వీస్ హబ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు యశ్వంత్ తెలిపారు. డ్రోగో డ్రోన్స్ తాజాగా తయారు చేసిన కృషీ 3 ప్రో డ్రోన్ ఒకసారి ఛార్జింగ్ చేస్తే నాలుగు ఎకరాల్లో క్రిమిసంహారక మందులను పిచికారీ చేస్తుంది. పూర్తిగా మందును నింపితే 24 నిమిషాలు, ఖాళీగా 42 నిమిషాలు గాల్లో ఎగురుతుంది. ఇప్పటి వరకు దేశంలో ఉన్న డ్రోన్లు ఒకసారి ఛార్జింగ్ చేస్తే రెండు ఎకరాల్లో మాత్రమే మందులను పిచికారీ చేసే సామర్థ్యం కలిగి ఉన్నాయి. నూతన డ్రోన్ తో రోజుకు 30 నుంచి 35 ఎకరాల్లో మందులను పిచికారీ చేయటంతో పాటు రైతులు 80 శాతం అధిక దిగుబడి పెంచుకునే అవకాశం ఉంది. సాధారణ డ్రోన్ లను వినియోగించే పరిజ్ఞానం ఉన్న రైతులు కూడా క్రిషి డ్రోన్ ను ఆపరేట్ చేయవచ్చు. నూతన డ్రోన్ లో మందులను సమర్థంగా పిచికారీ చేసే నాజిల్స్, ఓవర్ ఫ్లో ను తెలిపే సెన్సార్లు , డ్రోన్ ఆకాశంలో ఉన్నపుడు అవాంతరాలు ఎదురైతే అప్రమత్తం చేసే వ్యవస్థ ఇమిడి ఉన్నాయ్. డ్రోగో డ్రోన్స్ నూతనంగా ఆవిష్కరించిన, ఇప్పటికి అందుబాటులో ఉన్న తమ డ్రోన్ల ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్గఢ్, కేరళ, కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాల్లోని 30 లక్షల ఎకరాల్లో పురుగు నివారణ మందుల పిచికారీకి ఇఫ్కో సంస్థతో ఒప్పందం చేసుకుందని యశ్వంత్ తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ ఖర్చుతో రైతులు డ్రోన్ సేవలు వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు. దేశ వ్యాపితంగా డ్రోన్ సర్వీస్ హబ్ ఏర్పాటుకు తాము పెట్టుబడులు పెట్టమని, వెయ్యి మంది వుపేటర్లకు శిక్షణ ఇస్తామని యశ్వంత్ వెల్లడించారు. డ్రోగో డ్రోన్స్ తమ సేవలు మెరుగుపరిచేందుకు ఏ ఐ సాంకేతితకను జోడిస్తున్నట్లు తెలిపారు. వచ్చె ఏడాదికి 200 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నట్టు యశ్వంత్ వివరించారు

# కొరడా ఝుళిపిస్తున్న ఏసీబీ...

హైదరాబాద్, మే 18: ఏసీబీ అధికారులు మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. లంచం తీసుకుంటున్న అధికారులకు చుక్కలు చూపిస్తున్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఒక్కరోజే ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. వీరిలో ఒకరు వ్యవసాయ శాఖకు చెందిన వారు కాగా.. మరో ఇద్దరు విద్యుత్ శాఖకు చెందినవారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెంలో ఓ రైతు నుంచి లంచం డిమాండ్ చేసిన ఎన్పీడీసీఎల్ ఏఈని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అశ్వారావుపేటకు చెందిన రైతు కొనకళ్ల జనార్ధన్ తనకు మద్దికొండలో ఉన్న పొలానికి విద్యుత్ కనెక్షన్, ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు కోసం మీసేవా కేంద్రం ద్వారా రూ.లక్ష చలానా తీసి విద్యుత్ శాఖకు చెల్లించారు. అయితే, 2 నెలలు గడుస్తున్నా అధికారులు స్పందించలేదు. మరో రూ.లక్ష లంచం ఇవ్వాలని ఎన్పీడీసీఎల్ ఏఈ ధరావత్ శరత్ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో విసిగిపోయిన రైతు కుమారుడు ఆదిత్య ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ క్రమంలో సదరు అధికారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేందుకు ఏసీబీ అధికారులు వల పన్నారు. గురువారం సాయంత్రం స్థానిక పేపర్ మిల్లు సమీపంలో ఆదిత్య నుంచి ఏఈ శరత్ లంచం తీసుకుంటుండగా.. అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

నల్గొండ జిల్లాలో.. అలాగే, రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం వనస్థలిపురానికి చెందిన రైతు రవిసూర్యనారాయణకు నల్గొండ జిల్లా చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లిలో వ్యవసాయ భూమి ఉంది. పొలానికి, ఇంటికి విద్యుత్ కనెక్షన్ తీసుకోవడానికి 2022లో డీడీలు తీసి చింతపల్లి సబ్ స్టేషన్ లో అందించారు. అనంతరం మల్లారెడ్డిపల్లి లోని ఆర్టిజన్ ఉద్యోగి నడింపల్లి వేణుకుమార్ ను సంప్రదించగా.. కనెక్షన్ ఇచ్చేందుకు రూ.50 వేలు డిమాండ్ చేశారు. మొదట రూ.20 వేలు పని పూర్తైన అనంతరం రూ.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించారు. ఒప్పందం మేరకు గురువారం చింతపల్లిలోని సాయిబాబా దేవాలయం వద్దకు వస్తే డబ్బులిస్తానని వేణుకుమార్ ను రైతు రప్పించారు. అక్కడ రూ.20 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

### వ్యవసాయ ఉద్యోగి సైతం

అటు, నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం సాలూర క్యాంపు గ్రామానికి చెందిన వంగ నరేశ్.. మెదక్ జిల్లా నర్సాపూర్ లో ఎరువుల దుకాణం ఏర్పాటు చేసేందుకు ట్రేడ్ లైసెన్స్ కోసం ఈ ఏడాది మార్చిలో వ్యవసాయాధికారి అనిల్ కుమార్ కు దరఖాస్తు చేశారు. అయితే, ఈ అర్జీని ఉన్నతాధికారులకు నివేదించేందుకు సదరు ఉద్యోగి రూ.30 వేలు లంచం డిమాండ్ చేశారు. కాగా, నరేశ్ అప్పట్లోనే ఏసీబీని సంప్రదించగా.. ఉద్యోగి అనిల్ కదలికలపై నిఘా పెట్టారు. గురువారం నర్సాపూర్ లోని రైతు వేదికలో లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.

### టోల్ ఫ్రీ నెంబర్ ఇదే..

ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం అడిగితే.. అది ఎక్కువా, తక్కువా అని ఆలోచించొద్దని.. తమ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు.

# క్యాంప్ పాలిటిక్స్ షురూ...

## కీలక నేతల వరుస భేటీలు

హైదరాబాద్: తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు పూర్తైపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక నుంచి పూర్తి స్థాయిలో పరిపాలనపై దృష్టిపెడుతానని చెబుతున్నారు. రుణమాఫీ,కాంగ్రెస్ హామీల పూర్తిస్థాయి అమలు, మండలాలు, జిల్లాల రేషనైలేషన్ వంటి అంశాలపై ఫోకస్ పెడుతానని అంటున్నారు. అయితే టీ-కాంగ్రెస్ బాస్‌గా,రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చేసిన ఈ కామెంట్స్ సంగతి అటుంచితే..ఆ పార్టీలో కొన్ని కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మంత్రి వర్గానికి చెందిన కొందరు ముఖ్యుల వ్యవహార శైలితో అప్పుడే కాంగ్రెస్‌లో క్యాంపు రాజకీయాలు మొదలయ్యాయనే చర్చ జోరుగా సాగుతోంది. పార్టీకి సంబంధించిన కీలక నేతలు రహస్యంగా భేటీ అవుతుండడంతో..ఈ ప్రచారానికి మరింత ప్రయార్టీ ఏర్పడినట్లైంది. రాష్ట్రంలో పార్లమెంట్ ఎలక్షన్స్ ముగిసిన వెంటనే రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మరో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆయన స్వంత ఊరు ధన్వాడలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారివురు సుదీర్ఘ మంతనాలు జరిపారు. అదే టైంలో ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలతో పాటు తన అనుయాయులతో కేరళ వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం మంత్రుల భేటీలు,టూర్ల గురించి అస్సలు మాట్లాడడం లేదు. ఎన్నికలు పూర్తైనందున ఇక నుంచి పరిపాలనపైనే పూర్తిస్థాయిలో నజర్ పెట్టనున్నట్లు చెప్పుకొస్తున్నారు. అయితే రేవంత్ రెడ్డి ఈ రకమైన స్టేట్ మెంట్స్ ఇస్తున్నప్పుడు..భట్టి-దుద్దిళ్ల భేటీ,పొంగులేటి కేరళ టూర్ వెనక ఉన్న మతలబేంటి అనే అంశమే ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్ మారింది.లోక్ సభ ఎన్నికలకు ముందు టీ-బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తామేమీ కూల్చబోమని..కానీ,దాని అంతల అదే కూలిపోతే మాత్రం మేమేం చేయలేమని చెప్పుకొచ్చారు. ఇక రెండు రోజుల క్రితం బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కూడా కీలక వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. రేవంత్ సర్కార్ ఆగస్టు సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చని వెల్లడించారు. గతంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఇవే సంకేతాలిచ్చారు. దీంతో తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తికా గానే..కాంగ్రెస్ సర్కార్‌కు ఇబ్బందులు తప్పకపోవచ్చనే ప్రచారం జోరుగానే ఉంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతల్లో ఉన్న మంత్రులు కూడా క్యాంపు రాజకీయాలు నడుపుతుండడంపై ఆసక్తికర చర్చ మొదలైంది. పొంగులేటి కేరళ వెళ్లడం..విక్రమార్క,శ్రీధర్ బాబు భేటీ కావడంతో..అప్పుడే సర్కార్‌లో లుకలుకలు మొదలయ్యాయనే టాక్ వినిపిస్తోంది. వెరసి టీ-బీజేపీ నేతల స్టేట్ మెంట్లు..ఇటు అమాత్యుల వరుస భేటీలతో రేవంత్ సర్కార్‌కు ఏదో ఒక రకంగా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడవచ్చనే డిస్కషన్ మాత్రం జరుగుతోంది.అయితే ఇదే అంశాన్ని టీ-పీసీసీ నేతల వద్ద ప్రస్తావించినప్పుడు మాత్రం తమ పార్టీలో అలాంటి క్యాంపు రాజకీయాలేం నడవడం లేదని కొట్టిపారేస్తున్నారు. కేవలం రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున పొంగులేటి విడిది కోసం కేరళకు వెళ్లి ఉంటారని చెబుతున్నారు. అలాగే భట్టివిక్రమార్క-దుద్దిళ్ల శ్రీధర్ బాబు భేటీ వెనక కూడా అంతలా అంతర్యమేమీ లేదని కొట్టిపారేస్తున్నారు. అయితే కాంగ్రెస్ నేతల వివరణలు ఎలా ఉన్నా..మున్ముందు ఏదో జరగబోతుందనే అంచనాను రాజకీయాలు విశ్లేషకులు వేస్తున్నారు. అయితే ఎవరి ఎక్స్‌ఫెక్టేషన్స్ ఎలా ఉన్నా..చూడాలి మరీ మరికొద్ది నెలల్లో ఏం జరగనుందనేది.

# ఇక పవర్ ప్లాంట్లపై గురి..

## ఒప్పందాలపై బహిరంగ ప్రకటన

ఖమ్మం, మే 18: బీఆర్ఎస్ హయాంలో యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో జరిగిన అవకతవకలు, చత్తీస్‌గడ్ నుంచి విద్యుత్ ఒప్పందాలపై దర్యాప్తునకు కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి నెలలో జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నేతృత్వంలో కమిషన్ వేసింది. ఈ కమిషన్ దర్యాప్తును వేగవంతం చేసింది. తాజాగా, విచారణలో భాగంగా జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి ఓ బహిరంగ ప్రకటన విడుదల చేశారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ల నిర్మాణం, చత్తీస్‌గడ్ విద్యుత్ ఒప్పందాలపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే పది రోజుల్లో అందించాలని ప్రకటనలో పేర్కొన్నారు.మణుగూరు సమీపంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ స్థాపించడానికి అత్యంత ప్రభావవంతమైన సూపర్ క్రిటికల్ టెక్నాలజీ కాకుండా సబ్ క్రిటికల్ టెక్నాలజీని వినియోగించారని, రెండేళ్ల కాలం వ్యవధి సరిపోతుండగా. దాన్ని అధిక మూల వ్యయంతో ఎక్కువ కాలం అంటే 7 సవత్సరాల కాలం తీసుకోవడానికి గల కారణాలపై విచారణ జరుగుతుందని కమిషన్ పేర్కొంది. బహిరంగ పోటీ బిడ్డింగ్ ప్రక్రియ కాకుండా పూర్తిగా నామినేషన్ ప్రాతిపదికన ఈపీసీకి కాంట్రాక్ట్ అందించడంపైనా ఆరోపణలను ప్రస్తావించింది. అలాగే, డిస్కమ్స్ నుంచి ఎక్కువ వ్యయానికి కారణమవుతూ 179 నుంచి 388 కిలోమీటర్ల దూరంలోగల సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కోల్ ఫీల్డ్స్ నుంచి బొగ్గు సరఫరాతో దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను ఎందుకు స్థాపించారని, ఇందులోనూ బహిరంగ పోటీ బిడ్డింగ్ ప్రక్రియ కాకుండా ఎందుకు నామినేషన్ ప్రాతిపదికను సదరు యూనిట్ స్థాపనకు ఈపీసీకి కాంట్రాక్ట్ అందించారని పేర్కొందివీటితోపాటు చత్తీస్‌గడ్ రాష్ట్ర డిస్కమ్స్ నుంచి విద్యుత్ సేకరణకు బహిరంగ పోటీ బిడ్డింగ్ ప్రక్రియ అనుసరించలేదని కమిషన్ పేర్కొంది. కాంట్రాక్ట్ చేసుకున్న కెపాసిటీకి చాలా తక్కువ విద్యుత్ షెడ్యూలింగ్ అయినప్పటికీ పూర్తి కాంట్రాక్ట్ కెపాసిటీ అంటే 1000 మెగావాట్ల కొరకు కారిడార్‌కు సంబంధించి పీజీసీఐఎల్‌కు పూర్తి చెల్లింపులు జరిపారని వివరించింది. వీటిపైనా దర్యాప్తు చేపడుతున్నట్టు కమిషన్ పేర్కొంది. వీటికి సంబంధించి వివరాలు తెలిసినా లేదా అవగాహన ఉన్న వ్యక్తులు, సంస్థలు, నిపుణులు పది రోజుల్లోగా ఇనీతి2024.జూనీలివతీఏణఎజీతిశ్రీ.ఇనీఎకు ఈమెయిల్ లేదా బీఆర్కే భవన్‌లో 7వ అంతస్తులోని కమిషన్ కార్యాల యానికి వచ్చి లేదా తపాలా ద్వారా బట్వాడా కూడా చేయవచ్చు నని వివరించింది.మౌఖిక సాక్ష్యాలు ఇవ్వాలనుకుంటే తమకు ఆ విషయాన్ని తెలియజేస్తే అభ్యర్థనను కమిషన్ పరిశీలించి నిర్ణయాన్ని కమిషన్ తెలియజేస్తుందని జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి ఆ ప్రకటనలో వెల్లడించారు

# ఆర్టీసీలో ఉద్యోగుల జాతర

హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్ల కొరత తీవ్రంగా వేధిస్తుంది. రేవంత్ సర్కార్ తీసుకొచ్చిన మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల పెరిగిన రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపేందుకు సరిపోయేంత సిబ్బంది లేక ఆర్టీసీ తీవ్ర ఇబ్బందులు పడుతోంది. దీంతో నిత్యం ప్రజల నుంచి ఆర్టీసీ విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో ప్రస్తుతం 2 వేల డ్రైవర్ పోస్టులతోపాటు, మరికొన్ని కండక్టర్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. సిబ్బంది కొరత కారణంగా నిత్యం బస్సుల రాకపోకలకు అధికారులు సతమతం అవుతున్నారు. ఈ ఇబ్బందులను అధిగమించేందుకు ఆర్టీసీ ఓ నిర్ణయానికి వచ్చింది. వీలైనంత త్వరగా సిబ్బంది నియామకాలు చేపట్టాలని ఆర్టీసీ భావిస్తోంది. ఈ మేరకు డ్రైవర్, కండక్టర్ పోస్టులను విడివిడిగాకాకుండా.. డ్రైవర్ కమ్ కండక్టర్ పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తులు చేస్తోంది.అయితే ఈ పోస్టుల ద్వారా తీసుకున్న ఉద్యోగులను జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్లే సర్వీసుల్లో డ్రైవర్, కండక్టర్ డ్యూటీ ఒకరే చేసేలా నియామకాలు చేపట్టనున్నట్టు సమాచారం. అంటే డ్రైవర్ ఉద్యోగంలోకి వచ్చే వ్యక్తి కండక్టర్ డ్యూటీ కూడా చేయాల్సి ఉంటుందన్నమాట. ఈ మేరకు ఆర్టీసీ నిబంధనలను రూపొందిస్తుంది. దీనిపై సంస్థ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. తద్వారా ఖర్చు కూడా తగ్గుతుందనే భావన అధికారుల్లో బలంగా ఏర్పడటంతో ఈ దిశగా అడుగులు వేస్తున్నట్టు సమాచారం.అలాగే హైదరాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లోని విద్యాసంస్థల సమయపాలన ఒకేలా ఉండేలా మార్చాలని కోరుతూ ఆర్టీసీ ఆయా విద్యాసంస్థలకు లేఖలు రాసింది. అందుకు అనుగుణంగా 1500 బస్సులను కాలేజీలు, విద్యాసంస్థల సమయాల్లో నడిపేందుకు ఆర్టీసీ సన్నద్ధమవుతుంది.

# వీసా దారులకు గుడ్ న్యూస్

హైదరాబాద్: జూలో ఉద్యోగం కోల్పోయిన ఊ-1ః వీసా హోల్డర్ల కోసం ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ అమెరికా తాజా మార్గదర్శకాలను జారీ చేసింది. గూగుల్, టెస్లా, వాల్‌మార్ట్ వంటి ప్రధాన అమెరికన్ సంస్థలు ఇటీవల లేఆఫ్స్ ప్రకటించాయి. దీంతో చాలా మంది కార్మికులు తమ ఉద్యోగాలు కోల్పోయారు. ఈ ప్రభావం యూఎస్‌లో సెటిల్ అయిన ఇండియన్ టెక్ కార్మికులపై కూడా పడింది.అయితే, జూఅమో కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. జూలో తమ బసను పొడిగించుకునే అవకాశం కల్పించింది. ఉద్యోగం కోల్పోయిన ఊ-1ః వీసా దారులకు 60-రోజుల గ్రేస్ పీరియడ్ కల్పించింది. అయితే జూఅమో గ్రేస్ పీరియడ్ ముగిసిన తర్వాత ఏమి చేయాలనే ప్రక్రియను వివరించింది.

-వలసేతర స్థితి మార్పు కోసం దరఖాస్తును ఫైల్ చేసుకోవచ్చు.

-స్థితి సర్దుబాటు కోసం దరఖాస్తు పెట్టుకోవచ్చు.

-'బలవంతంగా పరిస్థితుల' ఉపాధి అధికార పత్రం కోసం దరఖాస్తును చేయవచ్చు.

-యజమానిని మార్చడానికి పిటిషన్ వేసుకోవచ్చు.

కొత్త యజమాని కోసం పని చేస్తున్నట్లయితే.. ఊ-1ః వలసేతర వ్యక్తులు అనుసరించాల్సిన నియమాలను కూడా జూఅమో వివరించింది. వీసా-హోల్డర్ ఉద్యోగాలను మార్చాలనుకుంటే.. వారి కొత్త యజమాని తప్పనిసరిగా ఫారమ్ ఎ-129ని నింపి సంబంధిత అధికారులకు పంపాలి. వ్యక్తి సమర్పించిన వెంటనే వారి కొత్త యజమాని కోసం పని చేయడం ప్రారంభించవచ్చు. ఉద్యోగాలను మార్చడానికి ముందు ఆమోదం కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు.ఫారమ్ ఎ-485ని సమర్పించడం ద్వారా శాశ్వత నివాసి (గ్రీన్ కార్డ్ హోల్డర్) అయ్యేందుకు దరఖాస్తు చేసి, కనీసం 180 రోజులు ఆమోదం కోసం వేచి ఉంటే, వారు అంతర్లీన పిటిషన్‌ను (ఫారమ్ ఎ-140) కొత్త ఉద్యోగ ఆఫర్‌కి తరలించవచ్చు ఒకే యజమానితో లేదా వేరే వారితో ఒకే రకమైన పని చేసుకోవచ్చని జూఅమో తెలిపింది.యజమాని స్పాన్సర్‌షిప్ అవసరం లేకుండా వలస వీసాల కోసం దరఖాస్తు చేసుకోగల కార్మికులు తమ స్థితిని సర్దుబాటు చేసుకోవాలనుకునే సమయంలోనే వారి వీసాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. వారి స్థితి సర్దుబాటు కోసం ఎదురు చూస్తున్నప్పుడు, వారు జూలో ఉండి, ఉపాధి అధికార పత్రాన్ని (ఇంఅ) పొందవచ్చు. వారు పెద్ద ఇబ్బందులను ఎదుర్కొంటున్న సందర్భాల్లో ఉపాధి ఆధారంగా వలస వీసా పిటిషన్‌ను మంజూరు చేసినట్లయితే.. వారు ఏడాది ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ (ఇంఅ)కి అర్హత పొందవచ్చు.

# మెదక్ లో పెరిగిన పోలింగ్...

మెదక్: పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి అందరి దృష్టి ఆ నియోజకవర్గంపైనే ఉంది. అక్కడ టికెట్ ఎవరికి ఇస్తారు.. బరిలో ఎవరు నిలుస్తారు.. ఇలా చాలా చర్చ జరిగింది. పోలింగ్ ముగిసింది.. ఇక ఇప్పుడు ఆ పార్లమెంట్ స్థానంలో ఏపార్టీ జెండా ఎగరేస్తుంది? ఏ అభ్యర్థి గెలిచే అవకాశం ఉంది? ఇలా కొత్త చర్చ జరుగుతోంది. ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎంతోమందిని ఆకర్షించిన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో తాజాగా ఇప్పుడు గెలిచేది ఎవరు అనే దానిపై జోరుగా చర్చ సాగుతోంది. మెదక్ పార్లమెంటుపై ఇంత చర్చ జరగడానికి కారణం గతంలో ఇక్కడ రాజకీయ ఉద్దండులు ఎంపీ బరిలో నిలిచి దేశ రాజకీయాలను మర్చారు. మెదక్ పార్లమెంట్ అంటేనే ఒక మినీ ఇండియా. వివిధ రాష్ట్రాల ప్రజలు ఇక్కడ నివసిస్తూ ఉంటారు. ఇక్కడి నుండి ఇందిరా గాంధీ ఎంపీగా పోటీ చేసి దేశ ప్రధాని కూడా అయ్యారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఇక్కడి నుండి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. అందుకే ఈ స్థానానికి అంతటి క్రేజ్. మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఈ మెదక్ పార్లమెంట్ నుండి బీఆర్ఎస్ నుండి వెంకట్ రాం రెడ్డి.. కాంగ్రెస్ నుండి నీలం మధు.. బీజేపీ నుండి రఘునందన్ బరిలో నిలిచారు. ఈ ముగ్గురు కూడా ఎన్నికల్లో గెలవడానికి తీవ్రంగా కృషి చేసారు. ఆయా పార్టీల జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు కూడా వారి అభ్యర్థుల గెలుపుకోసం జోరుగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైనా సరే మెదక్ పార్లమెంట్?పై జెండా పాతలని కసితో పనిచేశాయి మూడు ప్రధాన పార్టీలు. అందుకే చివరికి వరకు ఇక్కడ త్రిముఖ పోరే కొనసాగిందిదీనికి తోడు ఈసారి పోలింగ్ పర్సంటేజ్ కూడా బాగా పెరిగి.. 75.90 పోలింగ్ నమోదు అయ్యింది. గత ఎన్నికల్లో జరిగిన పోలింగ్ పర్సంటేజ్?తో చుస్తే ఈసారి 3.38 శాతం పెరిగింది. పెరిగిన పోలింగ్ ఎవరికి ప్లస్ అవుతుంది. ఈ త్రిముఖ పోరులో ఎవరు గెలుస్తారు అనే దాని పై బెట్టింగ్?లు కూడా జోరుగా నడుస్తున్నాయి. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా అందులో ఆరు స్థానాలను బీఆర్ఎస్ పార్టీ గెలిచింది. ఒక మెదక్ అసెంబ్లీ మాత్రం కాంగ్రెస్ దక్కించుకుంది. మొదటి నుండి కూడా బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఇక్కడ నల్లేరు మీద నడకే అనే ప్రచారం జరిగింది. కానీ కాంగ్రెస్, బీజేపీ కూడా ఈ సీట్?ను చాలా సీరియస్ గానే తీసుకున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ మెదక్ సీట్ దక్కించుకోవాలని కసిగా పనిచేసింది. దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన రఘునందన్ మెదక్ ఎంపీగా గెలవాలని గట్టిగా పనిచేశారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న మెదక్ పార్లమెంట్ స్థానంను దక్కించుకివడానికి కాంగ్రెస్, బీజేపి పార్టీలు బాగానే కృషి చేసాయి. అంతే స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ కూడా వ్యూహాలు చేస్తూ ముందుకు సాగింది.బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం మాజీ మంత్రి హరీష్ రావు అన్ని తానై ప్రచారం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ పార్లమెంటు పరిధిలో తన బస్సు యాత్రను నాలుగు నియోజకవర్గాల్ల కవర్ అయ్యేలా ప్లాన్ చేసి, ప్రచారం నిర్వహించారు. ఇక మెదక్ పార్లమెంట్ పరిధిలో కీలకమైన నియోజకవర్గం సిద్దిపేట నియోజకవర్గం. ఇక్కడి ప్రజలు ఏ పార్టీ వైపు నిలిచారు.? అనే చర్చ జోరుగా సాగుతోంది.

తెలంగాణ ఉద్యమం పురుడు పోసుకున్న నాటి నుంచి మెదక్ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల ఫలితాలను గమనిస్తే సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు తీర్పే కీలకంగా ఉంటుంది. సిద్దిపేట ప్రజలు ఏ పార్టీ వైపు నిలిస్తే ఆ పార్టీ గెలుపొందడం విశేషం. ఆ సెంటిమెంట్ దృష్ట్యా తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కేసీఆర్ చివరి సభను ఇక్కడే ఏర్పాటు చేశారు. సిద్దిపేట నియోజకవర్గ ప్రజలు ఏ పార్టీ వైపు నిలిచారన్న అంశంపై జోరుగా బెట్టింగ్?లు సాగుతున్నాయి. మెదక్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట నియోజక వర్గంలో 2,37,591 మంది ఓటర్లకు గాను 1,74,969 (73.64శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దుబ్బాక నియోజకవర్గంలో 2,00,125 మంది ఓటర్లకు గాను 1,64,952 (82.42 శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి: విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి పట్టణంలోని అమర్ నగర్ లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను పరిశీలించి, వేసవి సెలవుల్లో ఆట, పాటలతోపాటు చదువు నేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తున్నామని వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమ్మర్ క్యాంపులోని విద్యార్థులతో ముచ్చటిస్తూ పిల్లలు పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అని ప్రశ్నించారు.డాక్టర్ అవుతానని ఒకరు, పెయింటింగ్ ఆర్టిస్టు అవుతా అని ఒకరు, సైన్యంలో చేరుతానని మరొకరు, టీచర్ అవుతానని కొందరు, ఎయిరోనాటికల్ ఇంజనీర్ అవుతానని మరో విద్యార్థి తమ లక్ష్యాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. మన జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు మనం అనుసరించాల్సిన వ్యూహాలను తెలుసుకోవాలని, దానికి అనుగుణంగా మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సైన్యంలో చేరాలంటే శారీరకంగా సైతం మనం బాగా దృఢంగా తయారు కావాలని, అదే విధంగా పెయింటింగ్ ఆర్టిస్టు గా ఎదగాలంటే ఇంటి నుంచి వచ్చే ఒత్తిడులను తట్టుకుంటూ దృఢంగా ఉండాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే ముందస్తుగా మనం మంచి ఆరోగ్యంతో ఉండాలని, దీనికోసం చిన్నతనం నుంచే మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవా లని కలెక్టర్ తెలిపారు. చిన్నతనం నుంచే ఇంటి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని, మంచి పౌష్టికాహారాన్ని మాత్రమే తీసుకోవాలని, కొంత సమయం శారీరక దృడత్వం కోసం వ్యాయామం, క్రీడలు ఆడటం వంటివి చేయాలని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లలు పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. మనం పెద్ద ఆశయాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ఇటీవల కాలంలో భారతదేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్ -3 ను విజయవంతంగా చంద్రుడి పైకి పంపారని, పిల్లలు వీటిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా, వైద్యులుగా, ఐఏఎస్, ఐపిఎస్, దేశ సేవ చేసే విధంగా గొప్ప స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. సమ్మర్ క్యాంప్ లోని పిల్లలు వారు వేసిన పెయింటింగ్ లను కలెక్టర్ కు చూపించి, వాటిపై కలెక్టర్ ఆటోగ్రాఫ్ చేయించుకున్నారు.అనంతరం పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. పాఠశాలల్లో టాయిలెట్లు, ఇతర వసతులు ఉండేలా పర్యవేక్షించాలని రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సమ్మర్ క్యాంప్ వాలంటీర్ మితేష్ సింగ్, సమ్మర్ క్యాంప్ పిల్లలు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# జొన్న పంటలో పుష్కలంగా ఇథనాల్....

వరంగల్: చాలామంది తెల్ల, పచ్చ జొన్నలు తమ ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆహారంలో భాగం చేసుకుంటారు. ప్రస్తుతం దేశంలో మరో రకం జొన్న పంట సాగుపై వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశోధలు చేస్తున్నారు. అయితే తియ్యగా ఉండే ఈ రకం జొన్న తినడానికి ఉపయోగించరు. ఇందులో ఇథనాల్ ఎక్కువగా లభిస్తుంది. దీన్ని పెట్రోల్‌లో కలిపేందుకు వినియోగిస్తున్నారు. పెట్రోల్ దిగుమతిని తగ్గించి, పర్యావర ణాన్ని రక్షించేందుకు పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలని కేంద్ర లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం 12 శాతం ఇథనాల్ మాత్రమే పెట్రోల్‌లో కలుపుతున్నారు. ఇప్పటిదాకా.. చెరకు నుంచి తీసిన ఇథనాల్‌ను మాత్రమే వాడుతున్నారు. చెరకు విస్తీర్ణం రోజురోజుకూ తగ్గిపోతోంది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోతోంది. అందుకే ఇథనాల్ ఉత్పత్తి కోసం శాస్త్రవేత్తలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృషి సారించారు. తియ్యటి జొన్న పంటలో ఇథనాల్ పుష్కలంగా లభిస్తుందని గుర్తించి.. భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్) తోడ్పాటుతో దీనిని ఉత్పత్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఐకార్‌కు అనుబంధంగా పనిచేసే హైదరాబాద్‌లో ఉన్న భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ.. దేశంలో తియ్యటి జొన్న విత్తనోత్పత్తి కోసం సాగు చేస్తోంది.ఇందులో భాగంగానే వరంగల్ రీజియనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ లో కూడా రెండెకరాల్లో 'జైకార్ రసీలా' అనే రకం జొన్నను సాగు చేశారు. ఇప్పుడు అది కోతకు వచ్చింది. దేశవ్యాప్తంగా ఈ పంట సాగుకు ఐఐఎంఆర్ శాస్త్రవేత్త డా.ఏవీ ఉమకాంత్ నేతృత్వం వహిస్తున్నారు. ఆయన తన బృందంతో కలిసి బుధవారం వరంగల్‌లో సాగైన ఈ జొన్న పంటను పరిశీలించారు.మరో విషయం ఏంటంటే.. ఈ తియ్యటి జొన్న నుంచి ఇథనాల్‌ను బయటికి తీసేందుకు ప్రత్యేకంగా ఎలాంటి యంత్రాలు అవసరం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం చెరకు పరిశ్రమల్లో వినియోగిస్తున్న యంత్రాలను వీటికి ఉపయోగించవచ్చని అన్నారు.షుగర్ ఫ్యాక్టరీలల్లో ఏడాదిలో మూడు నుంచి నాలుగు నెలల పాటు ఉత్పత్తి నిలిచిపోతుందని.. ఆ సమయంలో ఈ జొన్న పంట నుంచి ఇథనాల్‌ను బయటికి తీయవచ్చని తెలిపారు. త్వరలోనే ఇది ఒక మంచి వాణిజ్య పంటగా మారే అవకాశం ఉండటమే కాకా.. పశువుల మేతకు సైతం బాగా పనికొస్తుందని స్పష్టం చేశారు.

# తెరమీదకు మళ్లీ ఆగస్టు సంక్షోభం....!

హైదరాబాద్: అది 1984 ఆగస్టు.. కాంగ్రెస్ కంచుకోటను బద్దలు కొట్టి ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి అప్పటికి ఏడాది మాత్రమే. ఆ సమయంలో గుండె ఆపరేషన్ కోసం అమెరికా కు వెళ్లిన ఎన్టీఆర్ కు ఊహించని షాక్ ఇచ్చారు నాదేండ్ల భాస్కర్ రావు. పార్టీలో అసమ్మతిని, తన పాత పార్టీ కాంగ్రెస్ అండను ఆయుధంగా మార్చుకుని ఎన్టీఆర్ ను దించి ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి దాదాపు పదేళ్ల తర్వాత చంద్రబాబు కూడా ఎన్టీఆర్ పై ఆగస్టు నెలలోనే తిరుగుబాటు చేసి ముఖ్యమంత్రి పదవి దక్కించుకున్నారు. అప్పటినుంచి తెలుగు రాజకీయాల్లో 'ఆగస్టు సంక్షోభం అనే మాట తరచూ వినపడుతూనే ఉంది. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సైతం ఆగస్టు సంక్షోభం తప్పదంటూ బీజేపీ లక్ష్మణ్ వ్యాఖ్యానించడంతో ఈ విషయం మరోసారి హాట్ టాపిక్ గా మారింది. 1984 ఆగస్టులో నాదెండ్ల భాస్కరరావు.. ఈ మేరకు 1983 జనవరి 9న ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్‌లో మొదటి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సంచలనం సృష్టించారు. అయితే శాసన మండలి కారణంగా పరిపాలనా నిర్ణయాల్లో స్తబ్ధత ఏర్పడుతుందని భావించి శాసనమండలిని రద్దుచేయడానికి అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు. దీంతో సొంత పార్టీకి చెందిన నాయకుల్లో ఎన్టీఆర్‌పై వ్యతిరేకత ప్రారంభమైంది. ఈ క్రమంలోనే 1984 జూన్, జూలైలో హార్ట్ బైపాస్ సర్జరీ కోసం ఎన్టీఆర్ అమెరికాకు వెళ్లడంతో ఎన్టీఆర్ పై వ్యతిరేకతను తనకు అనుగుణంగా మార్చుకున్న నాదెండ్ల భాస్కరరావు గవర్నర్ రాంలాల్‌గిరా సహాయంతో 1984 ఆగస్టు 16న ముఖ్యమంత్రి అయ్యారు. దీంతో 1984 ఆగస్టు 16 నుంచి 1984 సెప్టెంబర్ 16వరకు ఎన్టీఆర్ తన ప్రభుత్వాన్ని పునరుద్ధరించడానికి జాతీయ స్థాయిలో పోరాటం చేశారు. దీని ఫలితంగా 1984 సెప్టెంబర్ 16న నాదెండ్ల భాస్కరరావు సీఎం పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 1984 సెప్టెంబర్ 16న ఎన్టీఆర్ 2వసారి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత వెంటనే తిరుగుబాటు చేసిన ఎమ్మెల్యేలు పదవులలో కొనసాగకూడదని భావించిన ఎన్టీఆర్ తన ప్రభుత్వాన్ని రద్దు చేయాలని గవర్నర్‌ను కోరారు. దీంతో 1984 సెప్టెంబర్ 24 నుంచి 1985 మార్చి 8 వరకు ఎన్టీఆర్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగారు. 1995 ఆగస్టులో చంద్రబాబు.. ఈ తర్వాత 1985లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ 202 సీట్లలో విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. దీంతో ఎన్టీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 1989లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలైంది. ఆ తర్వాత 1994 ఎన్నికల్లో (మిత్ర కూటమితో కలిసి) అత్యధికంగా 246 సీట్లు సాధించి అధికారం దక్కించుకున్నారు ఎన్టీఆర్. 1994 డిసెంబర్ 12న ఎన్‌టీఆర్ నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే.. ఈ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన, పార్టీలో ఆయన రెండో భార్య అయిన లక్ష్మీపార్వతి జోక్యం పెరిగిందన్న విమర్శలు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులతో పాటు, పార్టీలో ప్రముఖులు సైతం ఎన్టీఆర్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో 1995 ఆగస్టులో ఎన్టీఆర్ పై అప్పటి మంత్రి, ఆయన అల్లుడు అయిన చంద్రబాబు సారథ్యంలో తిరుగు బాటు జరిగింది. మెజార్టీ ఎమ్మెల్యేల మద్ధతు కూడగట్టుకుని ముఖ్య మంత్రి పదవిని దక్కించుకున్నారు చంద్రబాబు. ఆ తర్వాత రామా రావు ఇక ముఖ్యమంత్రి కాలేకపోయారు. అప్పటి నుంచి రాష్ట్ర రాజకీయాల్లో ఆగస్టు నెల ఓ చరిత్రగా మిగిలిపోయింది. ఇటీవల బీజేపీ రాజ్యసభ సభ్యుడు డా.కె. లక్ష్మణ్ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల కోసం సీఎం రేవంత్ నేల విడిచి సాము చేసి అలవిగాని హామీలు ఇచ్చారన్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టిన రేవంత్ ఆగస్టులోపు రైతులకు రుణమాఫీ చేయకపోతే ఆగస్టు సంక్షోభం తప్పదంటూ కామెంట్స్ చేశారు. దీంతో మళ్లీ ఆగస్టు సంక్షోభం అన్న మాట తెలుగు నాట హాట్ టాపిక్ గా మారింది. అయితే.. లక్ష్మణ్ అన్నట్లుగా రేవంత్ సర్కార్ ఆగస్టు సంక్షోభానికి గురవుతుందా? లేక ఎలాంటి అవాంతరాలు లేకుండా రేవంత్ ప్రభుత్వాన్ని నడుపుతారా? అన్నది తేలాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## జూనియర్ ఎన్టీఆర్ ఇంటి స్థలంపై వివాదం హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్: తన ఇంటి స్థలంపై వివాదం తలెత్తడంతో సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీలోని 681 చదరపు గజాల స్థలం విషయమై సమస్య తలెత్తింది. తాను ఆ స్థలాన్ని సుంకు గీత అనే మహిళ నుంచి 2003లో కొనుగోలు చేశానని, చట్టప్రకారం అన్ని అనుమతులు పొంది అదే ఏడాది ఇంటి నిర్మాణం చేపట్టానని జూనియర్ ఎన్టీఆర్ చెబుతున్నారు. కానీ ఆ భూమిని ఎన్టీఆర్కు అమ్మిన వ్యక్తులు దానిని 1996లోనే తమ వద్ద తనాఖా పెట్టి రుణాలు పొందారంటూ ఎస్బీఐ, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, ఇండస్ఇండ్, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకులు సర్ఫేసీ యాక్ట్ కింద డెట్ రకవరీ ట్రైబ్యునల్ (డీఆర్టీ)ను ఆశ్రయించాయి. విచారణ జరిపిన డీఆర్టీ.. బ్యాంకులకు అనుకూలం గా తీర్పు ఇచ్చింది. బ్యాంకుల నోటీసులను సవాల్ చేస్తూ తొలుత డీఆర్టీలో ఎన్టీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న డీఆర్టీ ఆ స్థలంపై బ్యాంకులకే హక్కులుంటాయంటూ తీర్పు ఇచ్చింది. దాంతో ఎన్టీఆర్ ఫిర్యాదు మేరకు భూమి అమ్మిన గీతపై కేసు నమోదు అయింది. మరోవైపు డీఆర్టీ తీర్పుపై ఎన్టీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్పై జస్టిస్ సుజోయ్పాల్, జస్టిస్ జే.శ్రీనివాసరావు ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. డీఆర్టీ ఆర్డర్ కాపీ అందుబాటులో లేకపోవడంతో సమయం కావాలని జూనియర్ ఎన్టీఆర్ తరఫు న్యాయవాది కోరారు. తదుపరి విచారణను వెకేషన్ బెంచ్ ముందు పోస్టు చేయాలని విజ్ఞప్తి చేసినా అందుకు ధర్మాసనం నిరాకరించింది. విచారణను జూన్ 6కు వాయిదా వేసింది. కేసుకు సంబంధించిన అన్ని వివరాల డాక్యుమెంట్లను జూన్ 3లోగా అందజేయాలని ఆదేశించింది.

# క్యాంప్ ఆఫీస్ గా లేక్ వ్యూ గెస్ట్ హౌస్

హైదరాబాద్: ఇకపై సీఎం క్యాంప్ ఆఫీస్ గా లేక్ వ్యూ గెస్ట్ హౌస్? మారనుందా? రాజ్ భవన్ రోడ్డులోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్ ను సీఎం రేవంత్ రెడ్డి క్యాంపు కార్యాలయంగా వినియోగించనున్నారా? అవుననే అంటున్నాయి అధికార వర్గాలు. ప్రస్తుం సీఎం జూబ్లీహిల్స్ లోని తన నివాసం నుంచే పాలన సాగిస్తున్నారు. అయితే సమావేశాలకు ఇబ్బందికరంగా మారడంతో 'లేక్ వ్యూ' గెస్ట్ హౌస్ ని వినియోగించాలని యోచిస్తున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. జూన్ 2 తర్వాత ఆ భవనాన్ని ఏపీ నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుంది. ఆ తర్వాత క్యాంప్ ఆఫీస్ గా ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేసిన జూన్ 2 వ తేదీతో పదేళ్లు పూర్తవుతుంది. ఇప్పటిదాకా ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఇకపై తెలంగాణకు మాత్రమే రాజధానిగా మారనుంది. దీంతో ఏపీకి సంబంధించి హైదరాబాద్ లో కొనసాగుతున్న కార్యాలయాలు, గెస్ట్ హౌస్లు ఖాళీ చేయాల్సి ఉంటుంది. అలా కాని పక్షంలో కిరాయిలయినా వాటికి ఏపీ సర్కార్ కట్టుకోవాల్సివస్తుంది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం, సమైక్య ఏపీ విభజన జరిగిన 10 ఏళ్ల తర్వాత, అవశేష రాష్ట్రం ఏపీ తన ఆధీనంలో ఉన్న భవనాలను, హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌ను కూడా ఖాళీ చేసి తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించాలి. అంటే జూన్ 2 లోపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. అయితే ఖాళీ చేయడమా..? లేకుండా కిరాయిలు కట్టడమా అనే నిర్ణయం తీసుకొని కార్యాచరణలో పెట్టాలి.అయితే జూన్ 2 గడువు ముగిసే నాటికి ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువు తీరదు. జూన్ 4వ తేదీన అక్కడి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. దీంతో ఏం జరుగబోతోందనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం లేక్ వ్యూ అతిథి గృహం, లక్డీకాపూల్ లోని సీఐడీ ఆఫీసు, ఆదర్శ్ నగర్ లోని హెర్మిటేజ్ భవనం ఏపీ ప్రభుత్వ ఆధీనంలో



ఉన్నాయి. వీటిని ఖాళీ చేయడానికి మరో ఏడాది పాటు గడువు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో తెలంగాణ సర్కారును అభ్యర్థించింది. దీనిని తెలంగాణ సర్కారు తిరస్కరించినట్టు సమాచారం. అయితే అద్దె ప్రాతిపదికన ఏడాది పాటు వినియోగించుకునేందుకు అవకాశం ఇస్తుందని తెలుస్తోంది.లేక్ వ్యూ గెస్ట్ హౌస్ 13 విశాలమైన గదులతో రెండు అంతస్తుల భవనం కలిగివుంది. గెస్ట్ హౌస్ పునరుద్ధరించడానికి, ఫర్నీచర్స్ కొనుగోలుకు ఏపీ ప్రభుత్వం సుమారు రూ .8 కోట్లు ఖర్చు చేసింది. అయితే ఏపీ పరిపాలన విజయవాడకు మారిన తరువాత, గెస్ట్ హౌస్ ఖాళీగా ఉంది.2016లో అప్పగి ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిని రాజధానిగా ప్రకటించారు. పలు విభాగాలను, శాఖల కార్యాలయాలను అక్కడికి మార్చారు. ఏడాది పాటు ఈ తరలింపు ప్రక్రియ కొనసాగింది. 2019లో ఏపీ ప్రభుత్వం కొన్ని భవనాలను తెలంగాణ సర్కారుకు అప్పగించింది. అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ గా ఉన్న నరసింహన్ ఈ భవనాలను ఆస్తిపన్ను నుంచి మినహాయించాలని తెలంగాణ సర్కారుకు సూచించారు. లేక్ వ్యూ గెస్ట్ హౌస్, సీఐడీ ఆఫీసు, హెర్మిటేజ్ భవనాలను అవసరాల కోసం ఏపీ ప్రభుత్వం వినియోగించు కుంటుందని చెప్పారు. అప్పటి ప్రభుత్వం అంగీకరిచింది. ప్రస్తుతం గడువు ముగిసినందున ఈ మూడు భవనాలను ఏపీ ప్రభుత్వం ఖాళీ చేస్తుందా..? లేక అద్దె చెల్లిస్తుందా..? అనేది ఆసక్తికరంగా మారింది. అయితే లేక్ వ్యూ గెస్ట్ హౌస్ విషయంలో క్యాంప్ ఆఫీసుగా మార్చే దిశగా సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది.

## కౌంటింగ్ కేంద్రాలలో పకడ్బందీ భద్రతా చర్యలు

సంగారెడ్డి: ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కౌంటింగ్ కేంద్రం వద్ద పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ క్రాంతి అధికారులకు ఆదేశించారు. పటాన్ చెరు మండలం రుద్రారం గీతం యూనివర్సిటీ కళాశాల స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచిన జహీరాబాద్ ఎంపీ పరిధిలోని ఈవీఎంలకు చెందిన సెక్యూరిటీ లాక్ బుక్ రిజిస్టర్స్ లను, మూడు అంచెల సెక్యూరిటీ ఏర్పాటు ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ ఐడి కార్డు లేకుండా ఎవరిని అనుమతించవద్దని అఖీఖఈ సెక్యూరిటీ అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు, ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీ.సీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్న ప్రతి కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ సీల్ లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ , ఇఇఖఖీ సురేష్, తహసీల్దార్ రంగారావు , ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# గెలిస్తే అర్జునుడిని... ఓడితే అభిమన్యుడిని అవుతా

### గెలిచినా, ఓడినా చరిత్రలో నిలిచిపోతా
### నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

జగిత్యాల: నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నిక పద్మవ్యూహమని ,ఇక్కడ గట్టి పోటీ ఉంటుందని తెలిసి కూడా పోటీచేశానని, గెలిస్తే అర్జునుడిని అవుతా ఓడితే అభిమాన్యుడిని అవుతానని నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ నుండి ఓడినా, గెలిచినా చరిత్రలో నిలిచిపోతానని పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవనంలో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ సిట్టింగ్‌ఎంపీ బీజేపీదేనని తెలిసి రాజకీయంగా జన్మనిచ్చిన జగిత్యాల ప్రజలకు సేవచేయలనే తపనతో నిజామాబాద్ నుండి పోటీచేశానని, ఇక్కడ టఫ్ ఉన్నప్పటికీఅందరి ఆశీర్వాదంతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక ప్రణాళికతో రైతులకిచ్చిన హామీని నిలబెట్టేందుకురెండు లక్షలు మాఫీ చేసి తీరుతామని తెలిపారు. మద్దతు ధరకు అదనంగా రు.500 బోనస్ ఇస్తామని,ధాన్యం తూకంలో కోత లేకుండా సేకరిస్తున్నామని పేర్కొ న్నారు.రైతులను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ రైతు దీక్ష చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని జీవన్ రెడ్డివిమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నిలువరించేందుకే బీఆర్ఎస్ బిజెపికి అమ్ముడు పోయిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలోవరి వేస్తే ఉరి అని,కేవలం సన్న రకాలే సాగు చేయాలని, లేకుంటే ధన్యంకొనుగోలు చేయమని చెప్పి ,చెరువుల్లో తూములు బంధు చేసి రైతులను ఇబ్బంది పెట్టి,ఐదేళ్లు పూర్తి అయిన పూర్తి స్థాయిలో రుణ మాఫీ చేయలేదని,కెసిఆర్ సన్నరకాలు సాగుచేస్తే ఏవిధమైన ప్రోత్సాహంఇవ్వలేదని,సన్నారకలకు రూపాయలు 500 బోనస్ ఇస్తామంటే బీఆర్ఎస్ నాయకులు రైతు దీక్ష చేపట్టడం దయ్యాలు వేదాలువల్లించినట్లు ఉందని జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో బీఆర్ ఎస్ పార్టీపై ధ్వజమెత్తారు. పెరిగినపెట్టుబడులకు అనుగుణంగా క్వింటాల్ కు 3 వేలు ఉంటేనే గిట్టుబాటు అవుతుందని చెబుతూ కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తేరైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని 3వేలు మద్దతు ధర ఇస్తామనిస్పష్టం చేశారు.స్వామి నాథన్ సిఫార్సులు పరిగణలోకి తీసుకోవడం లేదని, ఆయనకు భారతరత్న ఇచ్చి, సూచనలు అమలుచేయకపోవడం హాస్యదపదమన్నారు. రైతులకు మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదనిరైతులకు అండగా నిలువాలని రు.500 బోనస్ ప్రకటిస్తేఎట్లా ఇస్తారు అని విమర్శించడం సరికాదన్నారు.పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా, రీ సైక్లింగ్ అరికట్టబడాలని అప్పుడే వినియోదారుడు పూర్తి స్థాయిలో వినియోగించు కుంటారని జీవన్ రెడ్డి అన్నారు.సన్న రకాల సాగు ఖరీఫ్ లోనే చేస్తారన్న విషయం కెసిఆర్ కు తెలుసో తెలియదోననిఖరీఫ్ పంట నాటికి రెండు లక్షలు రుణ మాజీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డీనిర్మాణాత్మకంగా కార్యాచరణ రూపొందించి, చర్యలు చేపడుతున్నమనిరైతులకు అండగా నిల్చేందుకు రైతు భరోసా అమలు చేసినం,ప్రభుత్వం అప్పు తీసుకు వచ్చి అయినా రుణ మాఫీ చేస్తామన్నారు.గతంలో క్వింటాల్ కు 10 కిలోల ధాన్యం అదనపు తూకం వెసింద్రని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి కోత లేకుండా సేకరిస్తోందని,ఈ ఏడాది అదనంగా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని చెప్పారు. కల్లాల వద్ద ఇబ్బందులు లేకుండా తడిసిన సేకరించెలా, రైతులు ఆందోళన పడకుండా చర్యలు చేపడుతున్నా మన్నారు. రైతులకు అండగా నిల్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరును బీ అర్ ఎస్ జీర్ణించుకోలేక, ఉనికి కాపాడుకోవాలని దీక్షలు చేస్తోందని,ప్రతిపక్షాలు బాధ్యతతో వ్యవహరించాలని హితవు పలికారు. డెడ్ స్టోరోజీ నుండి కుండా నీరు విడుదల చేసి పంటలను కాపాడినమని పేర్కొన్నారు. బిజెపి కి సిద్ధాంతం లేదని,కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయం చేయడం మినహా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉచిత విద్యుత్ , బోనస్ ఇస్తుందా,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నదా.. అని జీవన్ రెడ్డీ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పని చేస్తుందని భారతదేశ అభివృద్ధికి బాటలు వేసింది కాంగ్రెస్ పార్టని జీవన్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, దుర్గయ్య, జున్ను రాజేందర్, చిట్ల అంజన్న, జితేందర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో.. రైతులకు అపార నష్టం

మంథని: అకాల వర్షాలకు అన్నదాతలు కుదేలయ్యారు. ఉపరితల ద్రోణి ప్రభావంతో కురిసిన వర్షం కారణంగా చేతి కొచ్చిన వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డులో, కొన్ని చోట్ల కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కవర్లు కప్పిన సైతం తడిసిపోయింది. ఇక ఇదే విషయంపై రైతులను పలకరించగా రైతులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే మే, జూన్ నెలలో అకాల వర్షాలతో పంటలు పెద్ద ఎత్తున నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అకాల వర్షాలతో పంటలు అతలాకుతలం అయ్యాయి. ఈదురుగాలులతో వరి నేల రాలింది. ఆరబెట్టిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన పడుతున్నారు. రైతులకు ప్రతి ఏడాది ఈ అకాల వర్షాలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని రైతులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంథని మండలం లోని ఆరెంద.మల్లారం.వెంకటాపూర్ రైతులకు చెందిన పంట పొలాలు అన్నారం బ్యాక్ వాటర్ లో మునిగిపోయి నష్ట పోతున్నారు. మిగిలిన ఎకురం రెండెకరాల్లో వరి వేయగా ఈ నాలుగు రోజులుగా వీస్తున్న గాలి కురుస్తున్న వానలకు పోలాలలో వరి పడి పోయి నీటిలో మునిగి పోయి మొలకెత్తుతున్నాయి. ఈ విషయాలను పట్టించుకునే వారు కరువయ్యారు. ప్రభుత్వం ఆదేశించిన అధికార యంత్రాంగం నిమ్మకునీరేత్తడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. నష్టపోయిన మా పంట పోలాల ను సర్వే చేసి ప్రభుత్వం వెంటనే తగిన నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# బిపిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతక వ్యాదులు

### సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో రక్తపోటు దినం

జగిత్యాల: రక్తపోటును నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతక వ్యాధులకు గురవుతారని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ డాక్టర్ మల్లేశం అన్నారు.శుక్రవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో "ప్రపంచ రక్తపోటు దినం" అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రక్తపోటు పెరగడానికి కారణాలు,నియంత్రణకు మార్గాలు,రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ మల్లేశం మాట్లాడుతూ వరల్డ్ హైపర్ టెన్షన్ లీగ్ చొరవతో 2005 లో ప్రారంభమై ప్రతి ఏటా మే 17 రోజున ప్రపంచ రక్తపోటుదినం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. రక్తపోటుకు కారణాలుగా పొగాకు ఉత్పత్తుల వాడకం, మధుమేహం ఉండడం, కొలెస్ట్రాల్ అధికమవడం, స్థూల కాయం,ఉప్పు అధిక వినియోగం, ఆల్కహాల్ సేవనం,అధిక మానసిక ఒత్తిడి ,అనువంశిక కారణాలు లాంటివన్నారు.బి.పి.ని నియంత్రణకు ఆకు కూరలు, పాలు/పెరుగు, ఓట్ మీల్, అరటి పండ్లు, చేపలు, గోధుమలు, టమాట, జొన్నలు, గ్రీన్ పీస్, ఉల్లి, బొప్పాయి పండు, ఉసిరి, మజ్జిగలను, ఓట్స్ లాంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు . ఉప్పు, జంక్ ఫుడ్, చక్కర, కొవ్వులను పూర్తిగా తగ్గించాలన్నారు. పొగాకు, ఆల్కహాల్, ఉప్పు వాడకాలను కూడా పూర్తిగా తగ్గించాలన్నారు. వ్యాయామం, నడక, యోగ, ధ్యానం, 6,7 గంటల మధ్య నిద్ర ఉండాలన్నారు. లిఫ్ట్ కు బదులు మెట్ల మార్గాన్ని ఆశ్రయించాలన్నారు. ఇంటి భోజనంను మాత్రమే తీసుకోవాలన్నారు. సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ బి.పి.అంటువ్యాధి కాదని, మన అలవాట్లతో నివారించడం, నియంత్రణ చేయవచ్చన్నారు.బి.పి.రాకుండా పరిపూర్ణమైన జీవన శైలిని పాటిస్తూ రక్తపోటు సమస్య లేని భారతాన్ని నిర్మించుటలో మనందరం సహకరిదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.హన్మంత రెడ్డి, ఎం.డి. యాకూబ్, కోశాధికారి వెలముల ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శి బోబ్బాటి కరుణ,ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఆశోక్ రావు, సత్యనారాయణ, రాజ్ గోపాల్ చారి, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది పి.సతీశ్ రాజ్, కోశాధికారి సింగం గంగాధర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, రాయికల్ అధ్యక్షుడు సాయన్న,మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కథలాపూర్ అధ్యక్షుడు బాపు రెడ్డి, సారంగపూర్ అధ్యక్షుడు కాలగిరి గంగ రెడ్డి,మేడిపల్లి కార్యదర్శి ఎం.డి.బురాణొద్దీన్, జిల్లా, మండల,గ్రామాల సీనియర్ సిటిజెన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వరిధాన్యం ను త్వరగా తూకం వేసి మిల్లులకు పంపించాలి

జగిత్యాల: రైతులు పండించిన వరి ధాన్యంను త్వరగా తూకం వేసి మిల్లులకు పంపించాలని జగిత్యాల అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు.శుక్రవారం రోజున జగిత్యాల రూరల్,మేడిపల్లి ,మెట్ పల్లి మండలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కేంద్రాలకు వచ్చిన వరి పంటను తొందరగా కాంటా వేసి మిల్లులకు తరలించాలని అన్నారు. గురువారం వచ్చిన అకాల వర్షాల వలన పంట నష్టం గురించి తెలుసుకున్నారు.. అలాగే రెండు,మూడు రోజులలో పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు పూర్తి చేయాలని ,ఆయా కేంద్రాల నుండి ధాన్యం తరలించాలని అన్నారు.

# టీమిండియా కోచ్ కు పోటా పోటీ

ముంబై, మే 18: టీమిండియా కోచ్ పదవికి పలువురు సీనియర్ క్రికెటర్లు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే బీసీసీఐ మదిలో ఏముందో ఎవరికి తెలియడం లేదు. ఎవరికి చెవిలో చెప్పి, అప్లై చేయమని సలహాలిస్తున్నారో కూడా తెలీడం లేదు. అయితే చాలామంది అనుకునేదేమిటంటే.. డైరెక్టుగా బీసీసీఐ నుంచి అనధికారికంగా అయినా ఫోను వస్తే, అప్పుడు చూద్దామనే లెక్కలో కొందరు ఉన్నారని అంటున్నారు

### .వివివిఎస్ లక్ష్మణ్ కి ఆసక్తి ఉందా? లేదా?

ప్రస్తుతం లక్ష్మణ్ నేషనల్ క్రికెట్ అకాడమీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. అద్భుతమైన బ్యాటింగ్ క్రికెట్ ప్రపంచంలో తనదైన ముద్రవేసిన అతను ద్రవిడ్ తర్వాత టీమిండియాకు ప్రధాన కోచ్ బహుశా లక్ష్మణ్ కావచ్చునని అంటున్నారు. ద్రవిడ్ సెలవులో ఉన్నప్పుడు లక్ష్మణ్ భారత జట్టుకు కోచ్‌గా కూడా పనిచేశాడు.

### జస్టిన్ లాంగర్ అయితే బెటర్?

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్. అలాగే 2023 వన్డే వరల్డ్ కప్ ఆస్ట్రేలియా సాధించడంలో కోచ్ గా తన పాత్ర ఎంతో కీలకంగా ఉంది. అంతేకాదు ఆస్ట్రేలియా పలు విజయాల్లో జస్టిన్ లాంగర్ పాత్ర ఉంది. గతంలో విదేశీ కోచ్ లు ఉన్నప్పుడే మనవాళ్లు ఐసీపీ ట్రోఫీలు గెలిచారు. అందుకని ఈసారి విదేశీ కోచ్ లని తీసుకోవాలని అనుకుంటే మాత్రం జస్టిన్ లాంగర్ బెటర్ ఛాయిస్ అని అంటున్నారు.

### చెన్నై కోచ్.. స్టీఫెన్ ఫ్లెమింగ్

న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ అయిన స్టీఫెన్ ఫ్లెమింగ్ ప్రస్తుతం ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ కోచ్ గా ఉన్నాడు. ధోనీతో మంచి కెమిస్ట్రీ ఉండటంతో చెన్నయ్ ని తొమ్మిదిసార్లు ఫైనల్ వరకు తీసుకువెళ్లాడు. అంతేకాదు ఐదుసార్లు ట్రోఫీ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. తన ప్లానింగ్, ఆలోచనలు, వ్యూహాలు కలిసి రావడం వల్లే చెన్నయ్ ఇప్పుడు కూడా ప్లే ఆఫ్ రేస్ లోనే ఉండటం విశేషం. అయితే మహేంద్ర సింగ్ ధోనీ కూడా ఫ్లెమింగ్ పేరుని బీసీసీఐకి రికమండ్ చేశాడనే టాక్ ఒకటి నెట్టింట వినిపిస్తోంది.

### ఫైర్ బ్రాండ్ గౌతమ్ గంభీర్

గొప్ప క్రికెట్ బుర్రగా అందరూ కొనియాడే గౌతమ్ గంభీర్ కూడా భారత హెడ్ కోచ్ రేస్ లో ఉన్నాడు. కాకపోతే నోటి దురద బాగా ఎక్కువ. చిన్నా పెద్దా చూసుకోడు. ముందూ వెనుకా చూసుకోడు. మంచీ చెడ్డా చూసుకోడు. తనకి ఆ క్షణం ఏదనిపిస్తే అది అనేస్తాడు. తర్వాత ఎంత రచ్చయినా పోరాడతాడు తప్ప వెనుకడుగు వేయడు. అలాంటి మొండి ఘటం కోచ్ గా కరెక్టేనా? అంటున్నారు. అయితే కెప్టెన్ రోహిత్ శర్మతో మంచి అనుబంధం ఉంది. కోహ్లీతో గొడవలున్నా సర్దుకున్నారు. కోల్ కతా కెప్టెన్ గా ఉండి రెండుసార్లు ట్రోఫీ అందించాడు. ప్రస్తుతం మెంటార్ గా ఉండి ప్లే ఆఫ్ కి తీసుకువెళ్లాడు.

### ఫాస్ట్ బౌలర్.. ఆశిష్ నెహ్రా

ఇండియన్ క్రికెట్ లో ఒకనాటి ఫాస్ట్ బౌలర్లలో ఆశిష్ నెహ్రా కూడా ఒకడు. అయితే సౌమ్యుడు, వివాదాలకు దూరంగా ఉంటాడు. ఒకసారి మహేంద్ర సింగ్ ధోనీ తనని బూతులు తిట్టాడని అన్నాడు. కాకపోతే ఇలా అంతర్గత వ్యవహారాలని ఎప్పుడైనా బయటపట్టే మనస్తత్వం ఉన్నవాళ్లని కోచ్ గా తీసుకోరని అంటారు. ఎందుకంటే భవిష్యత్తులో భారత్ క్రికెట్ బొక్కలన్నీ బయటకి వస్తే ప్రమాదమని భావిస్తే, నెహ్రాకి అవకాశం ఉండకపోవచ్చు. ప్రస్తుతం గుజరాత్ హెడ్ కోచ్ గా ఉన్నాడు. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో గుజరాత్ కి ట్రోఫీ అందించడమే కాదు, ఒకసారి ఫైనల్ కి కూడా తీసుకువెళ్లాడు. వీరే కాకుండా ఢిల్లీ కోచ్ గా ఉన్న రికీ పాంటింగ్ పేరు కూడా బీసీసీఐ లిస్టులో ఉందని అంటున్నారు. మరి ఎవరికి అవకాశం వస్తుందో ఎదురుచూడాల్సిందే.

# అర్జున్ టెండూల్కర్ ఆగ్రహం.. స్మైల్ ఇచ్చిన స్టోయినిస్..



ముంబై : లక్నోతో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో.. ముంబై తరపున సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఆడాడు. అయితే అతను వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో ఆసక్తకిర ఘటన చోటుచేసుకున్నది. ఓ బంతికి వికెట్ల ముందు స్టోయినిస్‌ను అర్జున్ ట్రాప్ చేశాడు. కానీ థార్డ్ అంపైర్ ఆ నిర్ణయాన్ని కొట్టిపారేశారు. ఇక ఆ ఓవర్ ఫస్ట్ బంతికి ..స్టోయినిస్ ఓ బాల్‌ను నేరుగా అర్జున్ వైపు బాదేశాడు. అయితే బంతిని అందుకున్న అర్జున్ ఆవేశంగా..బ్యాటర్ స్టోయినిస్ వైపు విసంపోయాడు.చాలా కోపంగా కనిపించిన అర్జున్‌ను చూసి స్టోయినిస్ స్మైల్ ఇచ్చాడు.యువఫాస్ట్ బౌలర్ వైపుచూస్తూ స్టోయినిస్ ఏదో అనేశాడు

# ఇది ముగిసింది..మా మామ టీమ్‌కు వెళ్తున్నా- కేఎల్ రాహుల్

ఐపీఎల్-2024ను లక్నో సూపర్ జెయింట్స్ విజయంతో ముగించింది. వాంఖడే వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో 18 పరుగుల తేడాతో నెగ్గింది. 14 మ్యాచ్‌ల్లో ఏడింట్లో గెలిచి 14 పాయింట్లు సాధించింది. సీఎస్కేతో సమానమైన పాయింట్లు సాధించినప్పటికీ నెట్ రన్ రేటు కారణంగా ఆ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 214 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (75బీ 29 బంతుల్లో, 5%ఇ4, 8ఇ%6), కేఎల్ రాహుల్ (55బీ 41 బంతుల్లో, 3%ఇ4, 3ఇ%6) అర్ధశతకాలతో రాణించారు. నువాన్ తుషారా (3/28), పీయూష్ చావ్లా (3/29) చెరో మూడు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో ముంబై 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 196 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (68బీ 38 బంతుల్లో, 10%ఇ4, 3ఇ%6), నమన్ ధిర్ (62లిబీ 28 బంతుల్లో, 4%ఇ4, 5ఇ%6) పోరాడారు. రవి బిష్ణోయ్ (2/37), నవీనుల్ (2/50) తలో రెండు వికెట్లు తీశారు. విజయానంతరం లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్ మాట్లాడాడు. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించకపోవడం నిరాశ కలిగిస్తుందని అన్నాడు. "సీజన్ ప్రారంభంలో మా జట్టు ఎంతో బలమైనది, అన్ని విభాగాల్లో పటిష్టమైనదిగా భావించాను. కానీ జట్టులో ఆటగాళ్లకు గాయాలయ్యాయి. ఇది ప్రతి టీమ్‌కు జరుగుతుంటుంది. సమష్టిగా మేం సత్తాచాటలేకపోయాం. ఇవాళ మ్యాచ్‌లో చేసిన ప్రదర్శన మరిన్ని మ్యాచ్‌ల్లోనూ చేయాల్సింది. కానీ దురదృష్టవశాత్తు చేయలేకపోయాం" "జట్టులోని భారత పేసర్ల కోసం మా ఫ్రాంచైజీ ఎంతో పెట్టుబడి పెట్టింది. ఇది కేవలం రెండు నెలలు మాత్రమే కాదు, ఏడాది మొత్తానికి ఖర్చు చేసింది. మోర్నె మోర్కెల్ దగ్గర శిక్షణ



కోసం మయాంక్ యాదవ్, యుద్వీర్ సింగ్‌లను దక్షిణాఫ్రికా పంపించాం. వాళ్ల కష్టం ఫలించింది. నికోలస్ పూరన్ గొప్పగా ఆడాడు. మా అంతర్జాతీయ సీనియర్ ఆటగాళ్లు తమ స్థానాల్లో ఆడుతూ ఒత్తిడి జయించాలని అనుకున్నాం.

"ఈ సీజన్‌లో నా బ్యాటింగ్ గురించి ఎంతో నేర్చుకున్నాను. ముందు రోజుల్లో టీ20 ఫార్మాట్ మ్యాచ్‌లు తక్కువగా ఉన్నాయి. పొట్టి ఫార్మాట్‌లో తిరిగి టీమిండియాలో చోటు దక్కించుకోవాలి. మిడిలార్డర్ లేదా ఇతర స్థానంలోనా అని తెలియదు. ఇక ఇప్పుడు మా మామ టీమ్‌కు వచ్చాను. ఆయనతో కలిసి వరల్డ్ కప్‌లో 'శర్మ జీ కా బేటా'కి సపోర్ట్ చేస్తాను" అని కేఎల్ రాహుల్ అన్నాడు. తన మామ సునీల్ శెట్టి, రోహిత్ శర్మతో కలిసి రాహుల్ ఓ యాడ్ షూట్ చేశాడు. దీనిలో రాహుల్ కాదని, రోహిత్‌కు సునీల్ శెట్టి సపోర్ట్ చేస్తాడు. దాని గురించి రాహుల్ ఇలా ఫన్నీగా ప్రస్తావిస్తూ ప్రపంచకప్‌లో భారత్ గెలవాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు.

# ఆ సందర్భాల్లో హార్ట్ బ్రేక్ అయింది.. కోలుకోవడానికి సమయం పట్టింది


టీమిండియా స్టార్ బ్యాటర్, రన్ మిషన్ విరాట్ కోహ్లీ గురించి గానీ.. అతని రికార్డుల గురించి గానీ తెలియని వారు ఎవరుండరు. అంతర్జాతీయ క్రికెట్ తో పాటు ఐపీఎల్ లోనూ ఎన్నో రికార్డులు సాధించాడు. అయితే.. ఇన్ని రికార్డులు, ప్రశంసలు అందుకున్నప్పటికీ రెండు సందర్భాల్లో తన హృదయం బద్దలైందని చెప్పారు. ఇటీవల జియో సినిమా ఇంటర్వ్యూలో పాల్గొన్న విరాట్ కోహ్లీ.. 2016లో జరిగిన ఐపీఎల్, టీ20 వరల్డ్ కప్ టోర్నీల్లో తన హార్ట్ బ్రేక్ అయిందని చెప్పుకొచ్చారు. ఇంటర్వ్యూలో కోహ్లీ మాట్లాడుతూ.. "నా జీవితంలో 2016లో రెండుసార్లు హృదయం బద్దలైంది. ఒకటి టీ20 వరల్డ్ కప్ కాగా, మరొకటి అదే ఏడాది జరిగిన ఐపీఎల్ ఫైనల్. ఈ రెండింట్లో టీమిండియా ఓడిపోవడం నన్ను ఎంతో కుంగదీశాయి. భారత్ కు ప్రపంచకప్ అందించగలను అని అనుకున్నా అది నెరవేరలేదు. ఆ ఓటమి నుంచి కోలుకోవడానికి కొంత సమయం పట్టింది" అని కోహ్లీ వెల్లడించారు. కాగా, 2016 టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా సెమీస్ వరకు వెళ్లింది. సెమీస్ లో కరేబియన్ జట్టుతో తలపడి.. టీమిండియా 7 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. ఆ మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా.. 192 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని వెస్టిండీస్ సునాయాసంగా ఛేదించింది. కాగా.. ఈ మ్యాచ్ లో కోహ్లీ అజేయంగా 89 రన్స్ సాధించాడు. మొత్తంగా ఈ టోర్నీలో కోహ్లీ 273 పరుగులు చేశాడు. మరోవైపు.. 2016లో జరిగిన ఐపీఎల్ లో ఆర్సీబీ ఫైనల్ కు చేరింది. కాగా.. సన్



రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓటమిపాలైంది. 209 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బెంగళూరు.. పరాజయం పాలైంది. దీంతో.. ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ ను చేజార్చుకుంది. కాగా.. ఆ సీజన్లో కోహ్లీ ఏకంగా 973 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. అంతేకాకుండా.. 4 సెంచరీలు కూడా బాదాడు. అయితే.. ఇన్ని పరుగులు చేసినా ఆర్సీబీ టైటిల్ గెలవక పోవడం విరాట్‌ను తీవ్ర నిరాశకు గురి చేసింది. కాగా.. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్‌లోనూ కింగ్ కోహ్లీ టాప్ స్కోరర్ (661 పరుగులు) గా ఉన్నారు. అయితే మరికొన్ని గంటల్లో సీఎస్కేతో ఆర్సీబీ కీలక మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఆ జట్టుకు ప్లేఆఫ్ బెర్త్ దక్కే అవకాశం ఉంది. ఒకవేళ ఓడితే బెంగళూరు జట్టు టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

# రోహిత్ దూకుడు.. పవర్ ప్లేలో ముంబై స్కోర్..?

ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో వర్షం అంతరాయం కలిగించినా.. ముంబై ఇండియన్స్ ఓపెనర్లు దంచతున్నారు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ(43), డెవాల్డ్ బ్రెవిస్(10)లు ఎడాపెడా బౌండరీలు బాదుతున్నారు. దాంతో, ముంబై స్కోర్ బోర్డు పరుగులు పెడుతోంది. ఆరు ఓవర్లకు ముంబై వికెట్ కోల్పోకుండా 57 రన్స్ కొట్టింది. ముంబై విజయానికి ఇంకా 84 బంతుల్లో 162 రన్స్ కావాలి. లక్నో నిర్ధేశించిన భారీ ఛేదనను ముంబై ధాటిగా ఆరంభించింది. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన రోహిత్(43) దూకుడుగా ఆడాడు. మరో ఎండ్‌లో బ్రెవిస్(10) ఆచితూచి ఆడాడు. అయితే.. జట్టు స్కోర్ 33 వద్ద వాంఖడేలో వాన మొదలైంది. దాంతో, అంపైర్లు మ్యాచ్‌ను కాసేపు నిలిపివేశారు. 10 50 గంటలకు ఓవర్ల కోత లేకుండా యథావిధిగా మ్యాచ్ ప్రారంభమైంది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ కొండంత స్కోర్ కొట్టింది. ముంబై ఇండియన్స్ కంచుకోటలో చిచ్చరపిడుగు నికోలస్ పూరన్(75), కెప్టెన్ కేఎల్ రాహుల్(55)లు విధ్వంసం



సృష్టించారు. పోరాడితే పోయేదేమీ లేదన్నట్లుగా చెలరేగిన వీళ్లు నాలుగో వికెట్‌కు 109 రన్స్ జోడించి భారీ స్కోర్‌కు బాటలు వేశారు. ఆ తర్వాత కృనాల్ పాండ్యా(12 నాటౌట్), ఆయుశ్ బదొని(22 నాటౌట్) మెరుపులతో లక్నో జట్టు 6 వికెట్ల నష్టానికి 214 రన్స్ కొట్టింది.

# ఓటమితో ఆరంభించి ఓటమితోనే ముగించిన ముంబై..

### పూరన్ ఊచకోతతో లక్నోకు ఊరట విజయం

### రోహిత్, నమన్ మెరుపులు వృథా

### పదో స్థానంతో సీజన్‌ను ముగించిన హార్దిక్ సేన

ఐపీఎల్-17లో కొత్త కెప్టెన్ హార్దిక్ పాండ్యా సారథ్యంలో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ సీజన్‌ను ఓటమితో ఆరంభించి ఓటమితోనే ముగించింది. ముంబై వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో బౌలింగ్‌తో పాటు మిడిలార్డర్ వైఫల్యంతో పదో ఓటమిని మూటగట్టుకుంది. తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో నికోలస్ పూరన్ ఊచకోతతో లక్నోకు ఓదార్పు విజయం దక్కింది. ఆరంభంలో రోహిత్ శర్మ, ఆఖర్లో నమన్ ధీర్ మెరుపులే వాంఖడేలో ముంబై అభిమానులకు ఊరటనిచ్చాయి.

ముంబై: ఐపీఎల్-17 సీజన్‌ను ఓటమితో మొదలుపెట్టిన ముంబై ఇండియన్స్.. అపజయంతోనే ముగించింది. సొంత మైదానం వాంఖడేలో లక్నో సూపర్ జెయింట్స్‌తో తమ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడిన హార్దిక్ సేన.. 215 పరుగులను ఛేదించే క్రమంలో 196కే పరిమితమై 18 రన్స్ తేడాతో పరాభవాన్ని మూటగట్టుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో.. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' నికోలస్ పూరన్ (29 బంతుల్లో 75, 5 ఫోర్లు, 8 సిక్సర్లు) ప్రత్యర్థి బౌలర్లపై దండెత్తడంతో 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసింది. కెఎల్ రాహుల్ (41 బంతుల్లో 55, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. ఛేదనలో ముంబైకి రోహిత్ శర్మ (38 బంతుల్లో 68, 10 ఫోర్లు, 3 సిక్సర్లు) అదిరిపోయే ఆరంభమిచ్చినా మిడిలార్డర్ చేతులెత్తేశారు. ఆఖర్లో నమన్ ధీర్(28 బంతుల్లో 62 నాటౌట్, 4ఫోర్లు,5 సిక్స్‌లు) పోరాడినా ఆ జట్టు 196/6 వద్దే ఆగిపోయింది.

**నెమ్మదిగా మొదలై..**

లక్నో ఇన్నింగ్స్ మూడో బంతికే పడిక్కల్‌ను తుషారా డకౌట్ చేశాడు. స్టోయినిస్ (28) ఐదు బౌండరీలతో దూకుడు కనబరిచినా చావ్లా 6వ ఓవర్లో వికెట్ల ముందు దొరికిపోయాడు. చావ్లా ఓవర్లోనే రెండు భారీ సిక్సర్లు కొట్టిన రాహుల్.. తర్వాత నెమ్మదించాడు. స్టోయినిస్ స్థానంలో వచ్చిన దీపక్ హుడా (11) మళ్లీ చేతులెత్తేశాడు. 10 ఓవర్లకు లక్నో స్కోరు 69/3గా ఉంది.

**పూరన్ రాకతో..**

నెమ్మదిగా సాగుతున్న లక్నో స్కోరుబోర్డు పూరన్ రాకతో బుల్లెట్ వేగాన్ని అందుకుంది. కంబోజ్ బౌలింగ్‌లో సిక్స్‌తో పరుగుల ఖాతా తెరిచిన ఈ విండీస్ వీరుడు.. తర్వాత ముంబై బౌలర్లను ఊచకోత కోశాడు. కంబోజ్ 13వ ఓవర్లో రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 22 పరుగులు రాబట్టిన అతడు.. అర్జున్ టెండూల్కర్ 15వ ఓవర్లో రెండు సిక్సర్లతో 19 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తిచేశాడు. మరో ఎండ్‌లో రాహుల్ అతడికి పూర్తి సహకారం అందిస్తూనే ఫిఫ్టీ పూర్తిచేసుకున్నాడు. ధాటిగా ఆడే క్రమంలో ఈ ఇద్దరూ నిష్క్రమించినా ఆఖర్లో బదోని (22 నాటౌట్) లక్నో స్కోరును 210 మార్కు దాటించాడు. ఆఖరి 10 ఓవర్లలో లక్నో



ఏకంగా 145 పరుగులు రాబట్టడం విశేషం.

**రోహిత్, నమన్ బాదినా..**

కొండంత స్కోరును కరిగించే క్రమంలో ముంబై కూడా ఆది నుంచే లక్నో బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. బౌండరీతో పరుగుల ఖాతా తెరిచిన రోహిత్.. హెన్రీ రెండో ఓవర్లో మిడ్ వికెట్, లాంగాఫ్ మీదుగా భారీ సిక్సర్లతో వాంఖడేను ఉర్రూతలూగించాడు. నవీన్, మోహ్సిన్ ఓవర్లలో బౌండరీలతో విరుచుకుపడ్డ అతడు.. 28 బంతుల్లోనే 50 పరుగులు పూర్తిచేశాడు. రోహిత్‌కు అండగా నిలిచిన బ్రెవిస్ (23)ను ఔట్ చేసిన నవీన్ 88 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరదించడంతో ముంబై కుదుపునకు లోనైంది. సూర్యకుమార్ యాదవ్ డకౌట్ అవగా రోహిత్‌ను బిష్ణోయ్ ఔట్ చేసి లక్నోను పోటీలోకి తెచ్చాడు. హార్దిక్ పాండ్యా (16), నేహాల్ వధెరా(1) విఫలమయ్యారు. ఆఖర్లో నమన్ ధీర్ మెరుపులతో లక్నోను భయపెట్టినా ముంబైని విజయతీరాలకు చేర్చలేకపోయాడు.

**సంక్షిప్త స్కోర్లు**

లక్నో: 20 ఓవర్లలో 214/6 (పూరన్ 75, రాహుల్ 55, తుషారా 3/28, చావ్లా 3/29).

ముంబై: 20 ఓవర్లలో 196/6 (రోహిత్ శర్మ 68, నమన్ 62 నాటౌట్, బిష్ణోయ్ 2/37, నవీన్ 2/50)

# ఒలింపిక్స్‌కు మమ్మల్నే పంపిస్తారా?.. పారిస్ బెర్తు ఖాయం చేసుకున్నా రెజ్లర్లలో వీడని సందిగ్ధత

### - డబ్ల్యూఎఫ్ఐని వేడుకుంటున్న రెజ్లర్లు

### - మళ్లీ ట్రయల్స్ అంటే కష్టమే!

ఢిల్లీ: ఒలింపిక్స్ బరిలో నిలిచేందుకు గాను అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటి తమ 'బెర్తు'ను ఖాయం చేసుకున్నా రెజ్లర్లు మాత్రం తాము 'పారిస్'కు వెళ్తామా..? లేదా..? అన్న మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటివరకూ వేర్వేరు విభాగాల్లో ఐదు బెర్తులు మాత్రవే ఖాయమైనా.. భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) తీరుతో కోటాను ఖాయం చేసుకున్న రెజ్లర్లు ఆందోళనకు గురవుతున్నారు. డబ్ల్యూఎప్ఐ మళ్లీ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తానని చెప్పడం గందరగోళానికి దారితీస్తోంది. డబ్ల్యూఎఫ్ఐ తీరు వల్ల మెగా టోర్నీ ముంగిట తమకు మనశ్శాంతి కరువైందని వాళ్లు వాపోతున్నారు. భారత్‌కు తొలి బెర్తును అందించిన అన్షు మాలిక్ (57 కిలోలు) మాట్లాడుతూ.. 'ఇటీవల కాలంలో నేను ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నాను. నా ఫిట్‌నెస్‌ను కొత్తగా నిరూపించుకునేదేమీ లేదు. ఒలింపిక్స్ ముందు మాకు మానసిక ప్రశాంతత కావాలి. ఈ స్థితిలో ప్రతి రోజూ మాకు కీలకమే. నేను జూన్ 10 నుంచి ఇంటర్నేషనల్ ట్రైనింగ్



క్యాంప్ కోసం యూరప్ వెళ్లాల్సి ఉన్నా డబ్ల్యూఎఫ్ఐ ట్రయల్స్ కారణంగా దానిపై తుది నిర్ణయం తీసుకోలేకపోతున్నా' అని ఆవేదన వ్యక్తం చేసింది. మరో రెజ్లర్, 68 కిలోల విభాగంలో బెర్తును దక్కించుకున్న నిషా దహియా స్పందిస్తూ.. 'క్వాలిఫయర్స్ కోసం నేను బరువు తగ్గి గాయాలతో ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నా. ఇప్పుడు మళ్లీ ట్రయల్స్ అంటే అది నా శరీరం మీద తీవ్ర ప్రభావం చూపుతుంది' అని తెలిపింది. రెజ్లింగ్ సెలక్షన్ ట్రయల్స్‌పై డబ్ల్యూఎఫ్ఐ ఈనెల 21న ఢిల్లీలో సమావేశమవనుంది.

# పర్వీన్ హుడాపై వాడా నిషేధం

ఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్‌లో కోటా దక్కించుకున్న భారత యువ బాక్సర్ పర్వీన్ హుడాపై వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (వాడా) 22 నెలల నిషేధం విధించింది. 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి మధ్యకాలంలో డోప్ టెస్టులలో భాగంగా తన ఆచూకీని తెలియజేయనందుకు గాను వాడా ఆమెపై చర్యలకు ఉపక్రమించింది. రిజిష్టర్ టెస్టింగ్ పూల్ (ఆర్‌టీపీ)లో భాగంగా అథ్లెట్లు ప్రతి త్రైమాసికానికి తాము ఎక్కడున్నామన్నది సంబంధిత అధికారులకు సమాచారమివ్వాలి. వాడా నిబంధనల ప్రకా రం 12 నెలల వ్యవధిలో మూడుసార్లు విఫలమైతే వారు నిబంధనలను ఉల్లంఘించినట్టుగా పరిగణిస్తారు. పర్వీన్‌పై నిషేధంతో 57 కిలోల విభాగంలో బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఎఫ్ఐ) కొత్త ట్రయల్స్ నిర్వహించనుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**